J/Nellore/003/2018-20 R.N.I.No.25359/74
నెల్లూరు, 01.01.2021, శుక్రవారం సంపుటి : 40 సంచిక : 31 పేజీలు : 12, వెల : ₹ 5




# లాయర్

వ్యవస్థాపకులు : తుంగా రాజగోపాలరెడ్డి సంగ్రాహకులు : తుంగా శివప్రభాత్‌రెడ్డి
www.lawyerpatrika.com

## ఆంధ్రాలో..
# జగన్‌కి జనాదరణ
# నేతలకు నిరాదరణ



***తండ్రి నేర్పించిన నైతికత, తాను సంపాదించుకున్న విశ్వసనీయత, మూడువేల కిలోమీటర్లకుపైగా చేసిన పాదయాత్ర ద్వారా వచ్చిన పరిపక్వత, 151 సీట్లతో అధికారంలోకి వచ్చిన తరువాత చూపిస్తున్న పరిపాలనా దక్షత, వెరసి ఆంధ్రా యువ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డిని మానవీయ వ్యక్తిత్వం కలిగిన పరిపూర్ణ వ్యక్తిగా, సమర్ధవంతమైన పరిపాలనా శక్తిగా నిలబెట్టాయి.***

- ప్రజల గుండెల్లో జగన్ హీరో అనిపించుకుంటున్నాడు
- ప్రజాక్షేత్రంలో నాయకులు జీరోలవుతున్నారు
- క్యాడర్ అసంతృప్తితో ఉంది
- రెడ్డి సామాజికవర్గం పార్టీకి దూరమవుతోంది
- వాలంటీర్ల వ్యవస్థ ఆకట్టుకుంటోంది
- ప్రభుత్వం బాగుంది.. పార్టీ వెనుకబడుతోంది

ఆంధ్రాలో అపారమైన ప్రజాదరణతో వైసిపి ప్రభుత్వం ఏర్పడి డిసెంబర్ 2020కి 19 నెలలు పూర్తయింది. ఇప్పుడు రాష్ట్రంలో ఎక్కడ ఏ ఇద్దరు కలిసి మాట్లాడుకున్నా తరచూ వినపడేది ఒకే ప్రశ్న... ప్రభుత్వం ఎలా వుంది, జగన్మోహన్‌రెడ్డి పరిపాలన ఎలా సాగుతోంది...? ఈ ప్రశ్నకు ఎక్కువగా వస్తున్న జవాబు కూడా ఒక్కటే.... అధినాయకుడు బాగున్నాడు, పరిపాలన భేషుగ్గా వుంది, ప్రభుత్వం బ్రహ్మాండంగా పని చేస్తోంది కానీ పరిస్థితులే బాగా లేవు. అంటే ఏమిటి? అన్నీ బాగున్నా యని అంటూనే మరోవైపు ఏమిటీ నిర్లిప్తత, ఎందుకీ అసంతృప్తి...? ఇదే అర్థం కాని విషయం, ఎక్కడ లోపం జరుగుతోంది ఈ లోపం ఎవరికి శాపంగా మారబోతోంది...?

### కొత్త నీరు ....

దీనంతటికి కారణం పార్టీ నాయకులూ వారి ప్రవర్తన అన్నమాట సర్వత్రా వినిపిస్తోంది. జగన్మోహన్‌రెడ్డి ప్రభంజనంలో ఊహించని స్థాయిలో కొత్త యువ నాయకగణం రాజకీయాలలోకి రావడమే కాకుండా చట్టసభలకు కూడా ఎన్నికయ్యారు. కొంతమందైతే ఏకంగా మంత్రులైపోయారు. వీరందరికి ఇదొక కొత్త ప్రపంచంలా కనిపిస్తోంది. తమ జీవితంలో కలలోకూడా ఊహించని భోగం కలగడంతోపాటు ఒక్కసారిగా సమాజంలో తమ హోదా మారిపోవడంతో కొందరు వింత ధోరణితో ప్రవర్తిస్తూ ప్రజలకు దూరమవుతున్నారు.

2019 ఎన్నికలు పూర్తిగా జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికలు. జగన్‌ని ముఖ్యమంత్రిని చేయాలన్న దృఢమైన నిశ్చయంతో ప్రజలు ఓటే యడం కోసం పోటెత్తిన ఎన్నికలు.

(మిగతా 11వ పేజీలో)






# అన్నదాతలకు అండగా సిఎం జగన్

## - రైతుల ఖాతాల్లో సాయం నగదును జమచేసిన ప్రభుత్వం



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హన్‌రెడ్డి రాష్ట్రంలోని అన్నదాతలకు అండగా ఉంటూ నష్టపోయిన రైతులను ఆదుకుంటూ అందరి అభినందనలు అందుకుంటున్నారు. సిఎం జగన్ సూచన లతో రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతలను అన్నివిధాలా ఆదుకునేందుకు సమాయత్త మైంది. నివర్ తుఫాన్‌కు దెబ్బతిన్న రైతాం గానికి సాయం అందించారు. వైఎస్సార్ రైతు భరోసా, పిఎం కిసాన్‌పథకం కింద మూడోవిడత పెట్టుబడి రాయితీలను గత నెల 29న విడుదల చేశారు. తాడేపల్లిలోని సిఎం క్యాంప్ కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి జగన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలో మంత్రి మేకపాటి గౌతంరెడ్డి, కలెక్టర్ చక్రధర్‌బాబు, జేసీ హరేంద్ర ప్రసాద్, జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మెన్ నిరంజన్‌బాబురెడ్డిలు ఈ కార్యక్ర మంలో పాల్గొన్నారు. రైతు భరోసా పథకం కింద 2,43,502 మంది రైతులకు 61 కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేశారు. నివర్ తుఫాన్‌తో నష్టపోయిన 22,701 మంది రైతులకు 20.95 కోట్లను రైతుల బ్యాంకు ఖాతాల్లో జమచేయడంతో రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది.

### రైతుల అభ్యున్నతి కోసమే..

# కొత్త సాగుచట్టాలు

## బిజెపి జాతీయ కార్యదర్శి సత్యకుమార్




రైతుల అభ్యున్నతి కోసమే ప్రధాని నరేంద్రమోదీ సారథ్యంలో కొత్త సాగుచట్టాలను రూపొందించడం జరిగిందని, కాంగ్రెస్‌పార్టీవారు, కమ్యూనిస్టులు ఈ చట్టాలపై అసత్యప్రచారాలు చేస్తున్నారని, అలాంటి దుష్ప్రచారాలను ఎవరూ నమ్మవద్దని బిజెపి జాతీయ కార్యదర్శి సత్యకుమార్ రైతులకు తెలియజేశారు.

గతనెల 29న జిల్లాలోని ముత్తుకూరులో రైతు సదస్సు జరిగింది. కేంద్రం కొత్తగా తెచ్చిన సాగుచట్టాలపై రైతులకు అవగాహన కలిగించేందుకు ఈ సదస్సు ఏర్పాటు చేశారు. సత్యకుమార్ మాట్లాడుతూ ఎంతో శ్రమించి పంటలను పండించే రైతుల కష్టాలను కళ్ళారా చూసిన ప్రధాని మోదీ కర్షకుల బాధలు తీర్చేందుకు, అన్నదాతలను అన్నివిధాలా ఆదుకునేందుకు వారికెంతో మేలైనవిధంగా కొత్త వ్యవసాయ చట్టాలను తెచ్చారన్నారు. ఇప్పటికే అన్నదాతలకు అండగా ప్రధాని మోదీ కిసాన్ క్రెడిట్‌కార్డులు, పంటలబీమా వంటి ఎన్నో రకాల పథకాలను దేశవ్యాప్తంగా చేపట్టి అమలు చేస్తున్నారని, ప్రతి ఏటా రైతులకు 6వేల రూపాయల సాయాన్ని కూడా అందజేస్తున్నారని ఆయన గుర్తుచేశారు. దేశంలో ఏ ప్రాంతం నుంచైనా పంటలను రవాణా చేసుకునేందుకు వీలుగా కిసాన్‌రైల్ పేరుతో సరికొత్త రవాణా వ్యవస్థను ఏర్పాటుచేసి రైతులు తమ పంటలను దేశంలో ఎక్కడ అనుకూలమైన ధర ఉంటే అక్కడ అమ్ముకుని అధిక ఆదాయం పొందేలా ఏర్పాటుచేస్తే అది రైతులకు ఎందుకు వ్యతిరేకమవుతుందని, కావాలనే కాంగ్రెస్, కమ్యూనిస్టులు రైతుల్ని అలా తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. ఏళ్ళతరబడి దేశాన్ని పాలించిన కాంగ్రెస్ ఏనాడూ రైతుల బాధలు పట్టించుకోలేదని, ఇప్పుడు తమ స్వార్థం కోసం రైతులను రెచ్చగొడుతూ రైతులకు అన్యాయం చేయాలని ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఈ సభలో జిల్లా బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, కిసాన్‌మోర్చా రాష్ట్రఅధ్యక్షుడు శశిభూషణ్ రెడ్డి, బిజెపి తిరుపతి పార్లమెంటరీ విభాగం అధ్యక్షుడు దయాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి, బిజెపి జిల్లాఅధ్యక్షుడు భరత్‌కుమార్, కార్యదర్శి వంశీధర్‌రెడ్డి, మైనార్టీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు షఫీవుల్లా, నాయకులు కర్నాటి ఆంజనేయరెడ్డి, కిసాన్‌మోర్చా మండల అధ్యక్షుడు తిన్నెలపూడి సిద్ధయ్య, బిజెవైఎం నాయకులు సంపత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోలీసంటే..ఇలా ఉండాలి!

## మానవీయతను చాటుకుంటున్న ఓ హెడ్‌కానిస్టేబుల్



రోడ్డు పక్కన పడుకుని ఉన్న ఓ అభాగ్యునికి దుప్పటి కప్పుతున్న బ్రహ్మనాయక్

పోలీసంటే విధి నిర్వహణలో కరకుగా ఉండడమే కాదు.. అస హాయుల్ని ఆదుకోవాలి. మానవీ యతతో సమాజానికి తనవంతు సేవలందించాలి అనే తపనతో ఉన్నవారు కూడా ఎందరో ఉన్నారు. నెల్లూరులోని ఏఆర్ విభాగంలో పనిచేస్తున్న బ్రహ్మ నాయక్ కూడా అంతే. ఎక్కడ ఎవరు నిస్సహాయస్థితిలో కనిపిం చినా మానవత్వంతో చలించి పోతాడు. వెంటనే సొంతడబ్బులు ఖర్చుపెట్టి వారికి తనవంతు సాయం అందిస్తాడు. ఈ చలికాలంలో రోడ్లపై పడుకుని కనీసం దుప్పటి కూడా లేకుండా వణికిపోతున్న నిర్భాగ్యులకు దుప్పట్లు, ఆహారం అందజేస్తూ తన మానవీయతను చాటుకుంటున్నాడు. ఇప్పుడే కాదు, గత ఆరేళ్ళుగా ఆయన నిరుపేదలకు అన్నదానాలు, వస్త్రదానాలు చేస్తూ రోడ్లమీద, చెట్లకింద, దుకాణాల పక్కన పడుకుని ఉండే అభాగ్యులకు వృద్ధులకు తనవంతు మానవీయ సేవలందిస్తున్నాడు. పోలీసు అధికారులు కూడా బ్రహ్మనాయక్ సేవలను ఎంతగానో అభినందిస్తున్నారు. 'పోలీసంటే.. ఇలా ఉండాలి' అంటూ ప్రజలంతా బ్రహ్మనాయక్‌ను కొనియాడుతున్నారు.

### జిల్లా జడ్జిగా

# యామిని నియామకం

జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా సి.యామినిని నియమిస్తూ రాష్ట్ర హైకోర్టు ఇటీవల ఉత్తర్వులిచ్చింది. చిత్తూరుజిల్లా పోక్సో కోర్టు న్యాయమూర్తిగా పనిచేస్తున్న ఆమె పదోన్నతిపై జిల్లా జడ్జిగా నియమితు లయ్యారు. అదేవిధంగా నెల్లూరు 3వ అదనపు జిల్లాజడ్జిగా తూర్పుగోదావరి జిల్లా కాకినాడ పోక్సో కోర్టు న్యాయమూర్తి సత్యవాణిని నియమించారు. గుంటూరు ప్రత్యేక ఎక్సైజ్ కోర్టు న్యాయమూర్తిగా పనిచేస్తున్న ఎస్.దేవిసాయి శ్రీవాణి కావలి జూనియర్ సివిల్‌జడ్జిగా నియ మితులయ్యారు.

# హుండీల దొంగలు చిక్కారు

## - కావలి డిఎస్పీ వెల్లడి

ఆలయాల్లో హుండీలను హాంఫట్ చేస్తున్న దొంగలు ఎట్టకేలకు పోలీసులకు దొరికిపోయారు. ఎంతోకాలంగా చిల్లర దొంగతనాలు చేసే వీరు ఇటీవల కావలి ప్రాంతంలో పలు ఆలయాల్లో హుండీలు దొంగిలించి వాటిలోని డబ్బు దస్కాన్ని కాజేసి జల్సాలు చేసేవారు. అనేక ఆల యాల్లో హుండీలను చోరీచేస్తున్న వీళ్ళని గతంలో పోలీసులు పట్టుకుని విచారించి జైల్లో వేసినా, జైలు నుంచి బయటకొచ్చిన కొద్దిరోజులకే మళ్ళీ దొంగతనాలు చేయడం ప్రారంభించారు. ఎట్టకేలకు మరో చోరీ కేసు విచారణ చేస్తూ అనుమానితులైన వీరిద్దరినీ విచారించడంతో ఈ చోరీల గుట్టు రట్టయింది. ఆలయాల్లో హుండీల చోరీలకు బాగా అలవాటు పడిన కావలికి చెందిన నిందితులు నడింపల్లి గోపి, కొమ్మలపాటి గోవర్ధన్‌లను కావలి పోలీ సులు అరెస్ట్ చేసినట్లు డిఎస్పీ ప్రసాద్ గతనెల 29న విలేకరులకు తెలిపారు. కావలిలో ఇటీవల ఒకరి సెల్‌ఫోన్‌ను, కొంత డబ్బును దొంగిలించిన కేసులో విచారిస్తున్న పోలీసులు అనుమానితులైన వీరిద్దరిని కూడా విచారించడంతో ఈ దొంగతనాలన్నీ బయటపడ్డాయని, నింది తుల్ని అదుపులోకి తీసుకుని వారివద్ద నుంచి 28,555 రూపాయలను, సెల్ ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నా రని ఆయన వివరించారు. విలేకర్ల సమా వేశంలో డిఎస్పీతో పాటు కావలి ఒన్‌టౌన్ సిఐ కె.శ్రీనివాసరావు, ఎస్ఐ కొండయ్య, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మాతృభాషను పరిరక్షించుకోవాలి

## - శాసనమండలి ఛైర్మెన్ ఎంఎ షరీఫ్



మాతృభాష పరిరక్షణ కోసం అందరూ కంకణబద్ధులు కావాలని శాసనమండలి ఛైర్మెన్, తెలుగుభాష సంస్కృతి అభివృద్ధి సంఘం ఛైర్మెన్ ఎంఎ షరీఫ్ చెప్పారు.

గతనెల 29న ఆయన వెంకటాచలం మండలంలోని ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రాన్ని ఎమ్మెల్సీలు పివిఎన్ మాధవ్, విఠపు బాలసుబ్రహ్మణ్యం, కత్తి నరసింహారెడ్డితో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే అత్యంత పురాతనమైన, 3వేల ఏళ్ళ చరిత్ర కలిగిన తెలుగుభాషలో కవులు, సాహితీవేత్తలు రాసిన తాళపత్ర గ్రంథాలను ఇంకా సేకరించి అధ్యయనం చేయాల్సి ఉందన్నారు. తెలుగు భాషలో ఉన్న సాహిత్య ప్రక్రియలు మరేభాషలోనూ లేవని చెప్పారు. తెలుగు అధ్యయన కేంద్రానికి అవసరమైన భూమిని తదితర వసతులను కల్పించేందుకు తమవంతు కృషి చేస్తామని తెలిపారు. తెలుగు భాషాభివృద్ధికి ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు చేస్తున్న కృషి అపారమని ఆయన కొనియాడారు. ఉపరాష్ట్రపతి చొరవతోనే మైసూరులో ఉన్న ప్రాచీన అధ్యయన కేంద్రం నెల్లూరుకు వచ్చిందన్నారు. అనంతరం ఆయన స్వర్ణభారత్ ట్రస్ట్‌ను సందర్శించి ట్రస్ట్ సేవలను ప్రశంసించారు. తెలుగు విశిష్ట ప్రాచీన అధ్యయన కేంద్రం డైరెక్టర్ మునిరత్నంనాయుడు, విఎస్‌యు రిజిస్ట్రార్ డా.ఎల్‌వి కృష్ణారెడ్డి, ఆర్డీఓ హుస్సేన్‌సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

### మంత్రి గౌతంరెడ్డిని కలిసిన

# విద్యుత్‌శాఖ ఎస్ఇ ఆదిశేషయ్య



విద్యుత్‌శాఖ సూపరింటెండెంట్ ఇంజ నీర్‌గా ఇటీవలే బాధ్యతలు చేపట్టిన కె.ఆది శేషయ్య ఈనెల 28న రాష్ట్ర పరిశ్రమలు, ఐటీశాఖల మంత్రి మేకపాటి గౌతంరెడ్డిని నెల్లూరులోని ఆయన క్యాంప్ కార్యాలయంలో గౌరవపూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛం అందజేశారు. జిల్లాలో విద్యుత్‌శాఖకు సంబం ధించిన పలు అంశాలను ఆయన ఈ సందర్భంగా మంత్రితో మాట్లాడారు. ఎస్ఇతో పాటు మంత్రిని కలిసిన వారిలో విద్యుత్ శాఖ ఏఇలు పల్లమాల శ్రీహరిరావు, ఎ.జయ కృష్ణారెడ్డి, వైఎస్సార్ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ రీజనల్ సెక్రటరీ జివి శివయ్య తదితరులున్నారు.

**ఎస్ఇకి ఉద్యోగ సంఘాల ఆత్మీయ సన్మానాలు :**

కొత్తగా బాధ్యతలు చేపట్టిన విద్యుత్‌శాఖ ఎస్ఇ కె.ఆదిశేషయ్యను ఈనెల 28న నెల్లూరులోని విద్యుత్‌భవన్‌లో ఏపిఎస్పీడిసిఎల్ ముస్లిం, మైనార్టీ ఉద్యోగ సంఘం నాయకులు ఘనంగా సత్కరించారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్తాఫ్, నాయకులు సయ్యద్ రఫీ, నవాజ్‌జానీ, సందానిబాషా, మున్వర్ తదితరులు పాల్గొని ఎస్ఇకి ఆత్మీయ సన్మానం నిర్వహించారు. అదేవిధంగా ఏపి ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు భాస్కర్‌రావు, శ్రీనివాసులు, గోపీనాథ్, మురళీవేణు, రఘు తదితరులు కూడా ఎస్ఇ ఆదిశేషయ్యను గౌరవపూర్వకంగా ఘనంగా సత్కరించారు.

### సాయిదర్బార్‌లో

# కన్నులపండువగా దత్త జయంతి



శ్రీ దత్త జయంతి సందర్భంగా గతనెల 29న నెల్లూరు బాలాజీనగర్ శివార్లలో ఉన్న పద్మావతి నగర్‌లోని సాయిదర్బార్ అద్దాల మందిరంలో భక్తి శ్రద్ధలతో ప్రత్యేకపూజలు జరిగాయి. శ్రీ గురుదత్త స్వామికి అభిషేకాలు, విశిష్టసేవలు నిర్వహించారు. ఉదయం భజనలు, మధ్యాహ్నం శిరిడీ హారతులు నిర్వహించి ఆ తర్వాత భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. సాయిదర్బార్ మందిరం మేనేజింగ్ ట్రస్టీ మధుసూదనసాయి ఆధ్వర్యంలో కన్నుల పండువగా జరిగిన ఈ వేడుకల్లో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని దత్తస్వామిని దర్శించుకుని తరించారు.

### జనవరి 9న

# జిల్లాకి జగనొస్తున్నాడు



## నెల్లూరు లేదా గూడూరులో 'పట్టా'భిషేకం

ఆంధ్రా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా జనవరి 9న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నెల్లూరు జిల్లాకి రానున్నాడు. ఇప్పుడిప్పుడే కరోనా కనుమరుగవుతున్న తరుణంలో భూ పంపిణీ కార్యక్రమంతో ఆయన తన పర్యటనలను ముమ్మరం చేశాడు. డిసెంబర్ 25న తూర్పుగోదావరి జిల్లాలోని కొమరగిరిలో, 28న చిత్తూరుజిల్లాలోని ఊరందూరులో, డిసెంబర్ 30న విజయనగరం జిల్లాలోని గుంకలాంలలో ఆయన పర్యటించాడు.

**కొత్త ఏడాదిలో నెల్లూరు ....**

2021, జనవరి 9వ తేదీ నెల్లూరుకు రానున్నాడు సియం. జిల్లాలో గూడూరు లేదా నెల్లూరులో ఆయన భూ పంపిణీ చేస్తాడు. అధికారికంగా వివరాలు తెలియాల్సి వుంది. మొత్తానికి చాలా రోజుల తరువాత జగన్ నెల్లూరుకు వస్తున్నాడన్న వార్తతో వైసిపి శ్రేణుల్లో ఉత్సాహం ఉరకలు వేస్తోంది.

# పరిశ్రమల పట్నం కానున్న కృష్ణపట్నం

- పారిశ్రామిక కారిడార్‌కు గ్రీన్‌సిగ్నల్
- 2139 కోట్లతో ఏర్పాటుకు కేంద్రం ఆమోదం

జిల్లాలోని కృష్ణపట్నం ఇక పరిశ్రమల పట్నం కానుంది. సముద్రతీరంలో ఉన్న కృష్ణపట్నం పోర్టు కూడా ఇటీవలికాలంలో బాగా అభివృద్ధి చెందుతుండడంతో భవిష్యత్తులో రానున్న పరిశ్రమలకు కూడా ఎంతో ఉపయోగంగా ఉంటుంది. దివంగత మహనేత డా. వైయస్ రాజశేఖరరెడ్డి హయాంలో కృష్ణపట్నంపోర్టు మరింత అభివృద్ధి చెందింది. తాజాగా కోట్లాదిరూపాయల వ్యయమయ్యే పారిశ్రామిక కారిడార్ ఏర్పాటుకు గతనెల 30న ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ (సిసిఇఎ) గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడం విశేషం. కేంద్ర పరిశ్రమలు, అంతర్గత వాణిజ్య ప్రోత్సాహకశాఖ (డిపిఐఐటి) ఇచ్చిన ప్రతిపాదనలను చర్చించిన తర్వాత ఈ ప్రాజెక్టుకు ప్రధాని మోదీ ఆమోదం తెలిపారు. దీంతో కృష్ణపట్నం ప్రాంతవాసులే కాక జిల్లా ప్రజలందరిలో సంతోషం వ్యక్తమవుతోంది. సుమారు 2,139 కోట్లు 44 లక్షల రూపాయల అంచనా వ్యయంతో ఎంతో భారీఎత్తున నిర్మించనున్న ఈ పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు వల్ల ఉపాధి అవకాశాలు భారీగా పెరగడమే కాక, తయారీ రంగంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు ఎంతో వీలుంటుందని భావిస్తున్నారు. పోర్టులు, లాజిస్టిక్ హబ్‌లకు సరుకు రవాణాకు అనువుగా రహదారులు, రైళ్ళ అనుసంధానాలు కల్పించి స్వయంసమృద్ధి సాధించేలా తీర్చిదిద్దనున్నారు. చెన్నై-బెంగళూరు పారిశ్రామిక కారిడార్ పరిధిలో ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణపట్నం, అదేవిధంగా కర్నాటకలోని తుమకూరు కారిడార్‌తో పాటు గ్రేటర్ నోయిడాలోని మల్టీమోడల్ లాజిస్టిక్స్ హబ్, మల్టీమోడల్ ట్రాన్స్‌పోర్ట్ హబ్‌లకు కేంద్రం అనుమతులిచ్చింది. ఈ మూడు పారిశ్రామిక కారిడార్‌లకు కలిపి కేంద్రప్రభుత్వం మొత్తం 7752 కోట్ల రూపాయలు వ్యయం చేయనుంది. ఈ పారిశ్రామిక కారిడార్లను ఏర్పాటుచేయడం వల్ల కనీసం 2.8 లక్షల మందికి ఉపాధి కల్పించవచ్చని కేంద్రం అంచనా వేస్తోంది. ఏదేమైనా కృష్ణపట్నంకు ఇక పరిశ్రమలు తరలిరానుండడంతో యువతకు బాగా ఉపాధి అవకాశాలు వస్తాయని ప్రజలు సంతోషిస్తున్నారు.

# నెల్లూరులో సైన్స్ పార్కు



**- మంత్రి అనిల్**

రాష్ట్రంలోనే తొలిసారిగా నెల్లూరులో దాదాపు 25 కోట్ల రూపాయల వ్యయంతో సైన్స్ పార్కు ఏర్పాటుకు రంగం సిద్ధమవుతోంది. రాష్ట్ర నీటిపారుదల మంత్రి డా.అనిల్ గతనెల30న నెల్లూరు కార్పొరేషన్ కార్యాలయంలో అధికారులతో మాట్లాడుతూ ఈ విషయం చెప్పాడు. సైన్స్ పార్కు ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆయన అధికారులను ఆదేశించాడు. ఇళ్ళ పట్టాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా రెండు మూడురోజుల్లోనే సుమారు 14,900 ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తామన్నాడు. ఇంటింటి చెత్తసేకరణ కార్యక్రమం పూర్తిస్థాయిలో అమలుకావాలన్నాడు. నగరంలోని రెండు వార్డులను పైలట్ ప్రాజెక్టుల కింద తీసుకుని పారిశుద్ధ్యంపై ప్రత్యేకడ్రైవ్ చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించాడు.

# పాడిరైతులకు విజయ డెయిరీ కొత్త ఏడాది కానుక

- పాలసేకరణ లీటరుకు 7 రూపాయలు పెంచారు

నెల్లూరులోని విజయ డెయిరీకి పాలు పోస్తున్న పాడిరైతులకు ఇచ్చే పాలసేకరణ ధరను లీటరుకు 7 రూపాయల వంతున పెంచి రైతులకు కొత్త ఏడాది కానుకగా ఇస్తున్నాడు విజయ డెయిరీ ఛైర్మెన్ కొండ్రెడ్డి రంగారెడ్డి. సహకార డెయిరీ చరిత్రలోనే ఇలా ఎప్పుడూ లేనంతగా పాలసేకరణ ధరను ఒకేసారి లీటరుకు 7రూపాయల వంతున పెంచడం ఎంతో విశేషమని, ఈ ధరను జనవరి1 నుంచి పెంచుతున్నామని పేర్కొన్నాడు. ఇప్పటిదాకా 10శాతం వెన్న ఉన్న గేదెపాలకు లీటరుకు 56.40 రూపాయలు చెల్లిస్తుండగా ఇకనుంచి రూ.63.40 ఇస్తామని, 5 శాతం వెన్న ఉన్న పాలకు లీటరుకు రూ.3.50, ఆరుశాతం వెన్న ఉన్న పాలకు రూ.4.20 వంతున పెంచి ఇస్తామన్నాడు. ఇదేవిధంగా ఆవుపాల ధరను కూడా లీటరుపై రూ.1.25 వంతున పెంచుతున్నామని తెలిపాడు.

### ఆర్ఎస్ఎస్ ఆంధ్రా ప్రాంత సంఘచాలక్(అధ్యక్షుడు)గా

# నాగారెడ్డి హరికుమార్‌రెడ్డి

- కొండంత సేవకుడికి గోరంత పదవి



ఆర్ ఎస్ ఎస్ ఆంధ్రా ప్రాంత సంఘచాలక్ ( అధ్యక్షుడి) గా నాగారెడ్డి హరికుమార్‌రెడ్డి ఎంపికయ్యాడు. ఆయన నిరాడంబరుడు , నిస్వార్థ సేవా తత్పరుడు, కొండంత పనిచేసినా గోరంత ప్రచారం కూడా ఆశించని క్రమశిక్షణ కలిగిన ఆర్ ఎస్ ఎస్ కార్యకర్త. కొత్త అధ్యక్షుడి నియామకం కోసం మూడు సంవత్సరాలకొకసారి జరిగే ఎంపిక ప్రక్రియ డిసెంబర్ 26వ తేదీ కృష్ణా జిల్లా మంగళగిరి మండలంలోని నూటక్కి విజ్ఞాన విహార పాఠశాలలో ఏర్పాటు చేసిన రాష్ట్ర సమావేశాలలో జరిగింది.

నెల్లూరు జిల్లా కోవూరు మండలంలోని వేగూరు గ్రామం ఆయన స్వస్థలం. ఉన్నత స్థాయి వ్యవసాయ కుటుంబానికి చెందిన హరికుమార్‌రెడ్డి వ్యవసాయం (అగ్రికల్చర్) లో యం.యస్.సి. పట్టా పుచ్చుకున్నాడు. 1967లో అప్పట్లో నెల్లూరులో ఉన్న విక్రమ శాఖ ద్వారా ఆయన ఆర్ఎస్ఎస్‌లో చేరి సభ్యుడయ్యాడు. అప్పటినుండి నెల్లూరు చిత్తూరు జిల్లాలలో వివిధ హోదాలలో పనిచేసి అంకితభావం, చిత్తశుద్ధి కలిగిన ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా గుర్తింపును సాధించాడు. ఇన్నాళ్లకు రాష్ట్ర స్థాయి పదవి ఆయనను వరించింది. ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో భారతదేశంలో హిందూధర్మం విశేష ప్రాభవాన్ని సంతరించుకుంటున్న తరుణంలో హరికుమార్ రెడ్డిని ఈ పదవి వరించడం సంతోషం. ఆయన ఆర్ఎస్ఎస్‌కు చేస్తున్న కొండంత సేవకు ఈ పదవి ఆయనకు గోరంత గుర్తింపు మాత్రమే. భవిష్యత్తులో జాతీయస్థాయిలో ఆర్ఎస్ఎస్ ఆయన సేవలు వినియోగించుకుంటుందని ఆశిస్తూ, హరికుమార్‌రెడ్డికి 'లాయర్' అభినందనలు.






## 'ప్రభా'తం

# ఆశల పల్లకిలో.. 2021

**కరోనా సంవత్సరంగా ముద్రపడ్డ 2020 వెళ్లిపోయిందే కానీ, కరోనా మాత్రం పోలేదు. పైగా కొత్త కోరలు పెట్టుకుని ఈ కొత్త సంవత్సరంలో విజృంభించడానికి సిద్ధమవుతోంది. ప్రపంచాన్ని భయపెడుతున్న ఈ కరోనా రాకాసిని పూర్తిస్థాయిలో తరిమికొట్టేందుకు అందరూ సమిష్టిగా మరింత కృషిచేయాలి. కరోనాతో పాటు అన్నిరకాల విషపువ్యాధులపై అలుపెరుగని సమరం సాగించాలి. సంక్షోభాల నుంచే సంక్షేమానికి బాటలు వేసుకోవాలి. అపజయాల నుంచే విజయాలకు దారులు తీసుకోవాలి. వ్యాధుల బాధల నుంచి తేరుకుని మళ్లీ మానవాళి జీవితాలు ఆనందమయం కావాలి. ఈ కొత్త ఏడాది ఇదే సంకల్పం కావాలి.**

కొత్త సంవత్సరం..2021 ఆరంభమైంది. ప్రపంచ మానవాళికి ఇదో సంబరం. ఈ ఆనందం కంటే ప్రపంచానికి పీడలా దాపురించిన '2020 కరోనా సంవత్సరం' వెళ్ళిపోయిందనే సంతోషమే అందరిలో ఎక్కువగా కనిపిస్తోంది. అయితే 2020 సంవత్సరం పోయిందే కానీ, కరోనా మాత్రం పోలేదు. పోకపోగా సరికొత్త అవతారాలెత్తుతూ కొత్త కోరలు పెట్టుకుని కొత్త సంవత్సరంలో మళ్ళీ విజృంభించడానికి సిద్ధమవుతూ ఉంది. ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా 8 కోట్ల మందికి పైగానే ఈ మహమ్మారి వ్యాధి బారినపడి విలవిల్లాడుతుండడమే కాక, దాదాపు 18 లక్షల మంది దాకా ప్రాణాలు కోల్పోయారు. మనదేశంలోనూ కోటి మందికి పైగానే కరోనాతో బాధలు పడ్డారు. సుమారు ఒకటిన్నర లక్ష మంది దాకా మరణించారు. వైద్యుల పుణ్యమా అంటూ కోట్లాదిమంది కోలుకుంటున్నా ఇంకా లక్షలాదిమంది బాధితులు ఆసుపత్రుల్లో అల్లాడుతూనే ఉన్నారు. ఇంతటి ఘోర విపత్తు గతంలో ఎప్పుడూ వినలేదు..కనలేదు. ఈ మాయదారి జబ్బుతో మానవ జీవనమే స్తంభించిపోయింది. అన్ని దేశాల ఆర్థికవ్యవస్థలు, అన్ని రకాల వ్యవస్థలు చితికిపోయాయి. ప్రజల జీవనస్థితిగతులు చిన్నాభిన్నమైపోయాయి. చిన్నదేశాలతో పాటు అగ్రరాజ్యాలు సైతం ఈ వ్యాధి ధాటికి గజగజ వణుకుతున్నాయి. కంటికి కనిపించని సూక్ష్మక్రిమి ప్రపంచానికే ఇంతటి విపత్తును తెస్తుందని ఎవరూ ఊహించలేదు. ఈ వ్యాధి విజృంభణతో ఎవరికి..ఎప్పుడు ఏమవుతుందో తెలియని పరిస్థితి ఏర్పడింది. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం ఆకాశమంత ఎత్తు ఎదిగి మానవుడు అంతటా అజేయుడై ముందుకు సాగుతున్న నేటి కాలంలో.. ఈ మాయదారి వ్యాధి ముంచుకు రావడంతో ప్రపంచమే ఆగిపోయిందా అన్నంత ఆందోళన అందరిలో వ్యక్తమవుతోంది. ఒకవైపు ప్రాణాంతకమైన ఈ కోవిడ్ వైరస్‌ను నిరోధించేందుకు, కరోనాని జయించేందుకు ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసుకుంటుంటే, కరోనా వ్యాక్సిన్‌ల తయారీకి..పంపిణీకి పలు దేశాలు సమాయత్తమవుతుంటే..ఆ మాయదారి వ్యాధి వేషాలు మారుస్తూ ఎవరికీ అంతుపట్టని వ్యాధిగా మారి మరీ విజృంభిస్తోంది. ఏదేమైనా సరే ప్రపంచాన్ని బెంబేలెత్తిస్తున్న ఈ మహమ్మారిని తరిమి కొట్టేందుకు ప్రపంచం యావత్తూ ఒక్కటిగా నిలిచి ఎప్పటికప్పుడు దానిని కట్టడి చేసేందుకు అన్ని రకాల ప్రయత్నాలు.. ప్రయోగాలు చేస్తూనే ఉంది. మనదేశంలో కూడా ఈ మహమ్మారి విజృంభణ కొనసాగుతూనే ఉన్నప్పటికీ అందరి సమిష్టి కృషి, సహకారంతో వ్యాధిని కట్టడి చేయడంలో భారత్ ఎంతో ముందంజ వేస్తుండడం సంతోషదాయకం. గత ఏడాది సెప్టెంబర్‌లో రోజుకు దాదాపు 98 వేల కోవిడ్ కేసులు నమోదైతే డిసెంబర్ చివరి నాటికి ఆ సంఖ్య బాగా తగ్గి 20 వేలకు దిగిందంటే, సుమారు కోటి మంది దాకా ఈ వ్యాధి నుంచి కోలుకుని బయటపడ్డారంటే మనదేశం ఎంత శరవేగంగా కరోనా కట్టడికి చర్యలు తీసుకుంటోందో అర్థమవుతుంది. ప్రధాని వద్ద నుంచి అన్ని రాష్ట్రాల్లో గ్రామస్థాయి దాకా ప్రతి ఒక్కరూ కంటికి కునుకు లేకుండా ఈ వ్యాధి కట్టడికి తమవంతు కృషి చేస్తూ ఉండడమే ఇందుకు కారణం. కరోనా వ్యాప్తి నిరోధానికి భారీఎత్తున తీసుకుంటున్న చర్యల మూలంగా దేశంలో ఈ వ్యాధి బాగానే అదుపులోకి వచ్చింది. దేశం ఆర్థికంగా కూడా మెల్లగా పుంజుకుంటోంది. ఇక అందరూ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న కరోనా టీకాలు కూడా త్వరలోనే వచ్చేస్తోంది కనుక ఇక నిబ్బరంగా ఉండవచ్చనే భరోసా ఏర్పడింది. అయితే, ఇంతలోనే మళ్ళీ బ్రిటన్, నైజీరియాల్లో కొత్తరకం కరోనా రావడం అందరిలోనూ కల్లోలం రేపుతోంది. మన దేశంలోకి కూడా ఇది వచ్చిందనే సమాచారం ఆందోళన కలిగిస్తోంది. ఈ కొత్త కరోనాని మనదేశంలోకి రాకుండా మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి. అందరూ కలసికట్టుగా కరోనా మహమ్మారిని తరిమికొట్టేందుకు పట్టుదలతో సమాయత్తం కావాలి. గత ఏడాది దేశంలో సరైన సమయంలో లాక్‌డౌన్ పాటించడం వల్ల కరోనా బారినపడకుండా ఎన్నో ప్రాణాలు నిలిచాయి. వ్యాధి దరిచేరకుండా మాస్కులు ధరించడం, భౌతికదూరం పాటించడం, తరచూ వ్యక్తిగత శుభ్రత పాటిస్తుండడం, శానిటైజర్లు వినియోగించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, కరోనా నిబంధనలన్నీ తప్పనిసరిగా అనుసరించడం వల్లనే కరోనాను కట్టడి చేయగలిగామన్నది అందరికీ తెలిసిన విషయమే. అయినా ఆ మాయలమారి వ్యాధి పూర్తిగా పోలేదన్న వాస్తవాన్ని గమనించి, దాని నివారణకు కృషి చేయాలి. ఇప్పటికే వైద్యులు, సిబ్బంది, వైద్య నిపుణులు, శాస్త్రవేత్తలు, ప్రభుత్వాలు, అధికారులు అంతా కరోనా కట్టడికి ప్రాణాలకు తెగించి పోరాడుతుండడం దేశానికే గర్వకారణం. ప్రధాని మోడీ సారధ్యంలో కేంద్రప్రభుత్వంతో పాటు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు మానవాళికే సవాల్ విసిరిన ఈ మహమ్మారి అంతు చూసేందుకు నిరంతరం అలుపెరుగని యుద్ధం చేస్తూనే ఉన్నాయి. ఈ పోరాటం ఈ ఏడాదికే కాదు.. ఈ శతాబ్దానికే గర్వకారణమనే చెప్పాలి. ఈ పోరాటంలో మనం జయించి తీరాలి. పాత కరోనా, కొత్త కరోనాతో పాటు అన్నిరకాల మాయదారి వ్యాధులన్నీ అంతం కావాలి. కరోనాను గుణపాఠంగా తీసుకుని మన ఆరోగ్యవ్యవస్థల్ని ఇంకా బలోపేతం చేసుకోవాలి. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల ఏమాత్రం ఏమరుపాటు లేకుండా ఎవరి జాగ్రత్తల్లో వారుండాలి. వీలైనంతగా రోగనిరోధక శక్తిని పెంపొందించుకోవాలి. ఈ ఏడాదైనా ఆ కరోనా రాకాసి పీడ పూర్తిగా విరగడ కావాలి. కొత్త ఏడాది కొత్త ఆశల చిగురింతలతో.. కొంగ్రొత్త కోరికల తుళ్ళింతలతో సకల మానవాళి జీవితాలు మళ్ళీ ఆనందమయం కావాలి. నిరాశలు వీడి కష్టాలను అధిగమించేందుకు అందరూ సిద్ధం కావాలి. సంక్షోభాల నుంచే సంక్షేమానికి దారులు తీసుకోవాలి. అపజయాల నుంచే విజయాలకు మార్గాలు వేసుకోవాలి. కరోనాపై సాగే పోరాటంలో ప్రతిఒక్కరూ ఒక్కో వీరసైనికుడు కావాలి. ఇదే..ఈ కొత్త ఏడాది మనందరి కర్తవ్యం కావాలి. ఏదేమైనా కరోనాతో పాటు అన్ని రకాల వ్యాధులను, బాధలను తరిమికొట్టి సకల మానవాళికి శాంతిని..కొత్త కాంతిని తెచ్చేందుకు ఆశలపల్లకిలో వచ్చిన ఈ కొత్త ఏడాదికి స్వాగతం.. సుస్వాగతం!..

# నోరుజారుతున్న నాయకులు

తెలుగు రాష్ట్రాలలో రాజకీయ నాయకులు చేసుకుంటున్న పరస్పర దూషణలు చూస్తుంటే జుగుప్స కలుగుతోంది. రెండు రాష్ట్రాల్లోనూ నేతలు దిగజారి నోరు జారుతున్నారు. ప్రస్తావించలేని భాషతో బూతు పదజాలాలను ప్రయోగిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మంత్రుల స్థాయిలో ఉన్న నాయకులు కూడా తమ స్థాయి మర్చిపోయి బూతు మంత్రాలు వల్లించడం చూస్తుంటే రాజకీయాలు ఎంతటి నీచపు స్థాయికి దిగజారిపోయాయో అర్థమవుతుంది. ఇలాంటి సంస్కార హీనులు తెలుగు రాష్ట్రాలలో ప్రజా ప్రతినిధులుగా ఉండడం తెలుగు జాతికే అవమానం.




**కర్ణాటక విధాన పరిషత్ డిప్యూటీ చైర్మన్ విషాదాంతం కనువిప్పు కావాలి**

నేటి నికృష్టపు రాజకీయాలలో కూడా ఆత్మాభిమానం కలిగిన వారుంటారని నిరూపించాడు, కర్ణాటక విధానపరిషత్ డిప్యూటీ చైర్మన్ ధర్మేగౌడ. ఇటీవల (డిసెంబర్ 15న) విధానసభలో కాంగ్రెస్ పార్టీ సభ్యులు స్పీకర్ స్థానం నుండి ధర్మేగౌడను బలవంతంగా దించి కింద పడేసిన సంఘటనతో మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకున్నట్లుగా ఆయన రాసిన సూసైడ్ నోట్‌లో పేర్కొన్నట్లుగా కథనాలు వస్తున్నాయి. గ్రామ పంచాయతీ సభ్యుడి స్థాయి నుండి అంచెలంచెలుగా ఎదిగి అనేక పదవులలో పనిచేసి మంచి పేరు తెచ్చుకున్న వ్యక్తి ధర్మేగౌడ. అలాంటి వ్యక్తికి మండలి సాక్షిగా ఘోర అవమానం జరగడంతో మానసిక క్షోభకు గురై ఆత్మహత్య చేసుకున్నాడు. ఒక రకంగా ఇది కాంగ్రెస్ పార్టీ చేసిన హత్యగానే పరిగణించవచ్చు. ధర్మేగౌడ వంటి నిఖార్సైన సున్నిత మనస్తత్వం కలిగిన నేతలను చూసిన కళ్ళతో నేటి అసెంబ్లీ రౌడీలను చూస్తుంటే రాజకీయ వ్యవస్థ పైనే అసహ్యం కలుగుతోంది.

నేర చరిత్ర ఉన్నవాళ్లు రాజకీయాలలో పోటీ చేయడానికి అనర్హులుగా ప్రకటించినట్లే భాషా పరిజ్ఞానం లేని నిరక్షరాస్యులను కూడా రాజకీయాలలోకి రాకుండా నియంత్రించాలి.

*వై. కిరణ్మయి,* హైదరాబాదు.

# నెల్లూరులో తిరుగుతున్నట్లే వుంది

ప్రతివారం 'లాయర్'లో వస్తున్న వార్తలు చదువుతుంటే వేల మైళ్ళ దూరంలో ఉన్నా నెల్లూరులో ఉన్న అనుభూతి కలుగుతోంది. గతవారం సినిమాహాళ్ళ పునః ప్రారంభం, క్రిస్మస్ వేడుకలు, ముఖ్యమంత్రి జన్మదినాన రక్తదాన శిబిరాలు, ఆదాలకు అవార్డు, మన దేవాలయాలు శీర్షికలో వేళాంగిణి మాత విశేషాలు, గూడూరు వార్తలు, పెళ్లిళ్లు ఇలా విషయాలన్నీ సరళమైన భాషలో కళ్ళకు కట్టినట్లు అందించారు. ప్రపంచ నలుమూలలా ఉన్న నెల్లూరీయులను ప్రతీ వారం క్రమం తప్పకుండా పలకరిస్తున్న 'లాయర్'కి నా అభినందనలు.

*పి. యస్. రెడ్డి,* మెంఫిస్, టెనెస్సి, యుఎస్ఏ.

**లాయర్**

**పాఠకులకు మనవి**
**మా(మీ) లాయర్ పత్రికకు**
**సమాచారం / లేఖలు**
**పంపదలచిన వారు**
**9866314741 నంబరుకు**
**వాట్సయాప్ ద్వారా గాని, లేదా**
**lawyerpatrika@gmail.comకి**
**ఈ-మెయిల్ ద్వారా గాని**
**పంపవలసిందిగా విజ్ఞప్తి.**
**పోస్టల్ చిరునామా :**
**ఫ్లాట్ నెం. 1 & 2, మెయిన్‌రోడ్డు,**
**మాగుంట లే అవుట్, నెల్లూరు - 3.**
**- సం/-**

# మహత్కార్యం 'పట్టా'భిషేకం

ఆంధ్రాలో 33లక్షల మందికి ఇళ్ళ స్థలాల పట్టాలు ఇవ్వడం, ఆ స్థలాలలో ఇళ్ళు కూడా కట్టించి సుమారు 17000 కాలనీలకు జగనన్న కాలనీలుగా నామకరణం చేసే దిశగా ఆంధ్రా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గారి నాయకత్వంలోని ప్రభుత్వం అడుగులు వేయడం వినడానికే చాలా ఆనందంగా వుంది. ఇది కార్యరూపం దాల్చి అన్ని కుటుంబాలూ గృహ ప్రవేశాలు చేస్తుంటే చూడడానికి రెండు కళ్లూ చాలవేమో అనిపిస్తుంది. రాష్ట్రంలో సొంత ఇల్లు లేని పేదవాడు ఉండకూడదు అని జగన్ గారు చెప్తున్నప్పుడు ఇది సాధ్యమయ్యే పనేనా అని అనుకున్న వాళ్ళందరిని ఆశ్చర్యపరుస్తూ తాను చెప్పింది చేసి చూపిస్తున్నాడాయన. ఆంధ్రప్రదేశ్‌లో పేదవారికి పట్టాభిషేకం అంటూ మహత్కార్యాన్ని చేపట్టిన జగన్ గారికి అభినందనలు.

*యం. చంద్రమౌళి,* కొత్త ఢిల్లీ.

# సేవా రుషిలా కనిపిస్తున్న మన ప్రధాని

మన ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఇటీవల జుట్టు, గడ్డం పెంచి కొత్త గెటప్‌లో కనిపిస్తున్నాడు. రామ మందిరానికి భూమి పూజ చేసినప్పటినుండి ఆయన దీక్ష పూనినట్లున్నాడు, బహుశా రాముడి ఆలయం ప్రారంభమయ్యే వరకు మొక్కు తీర్చుకోడు కాబోలు. ఈ కొత్త అవతారంలో హిందుత్వానికి నిలువెత్తు ప్రతీకగా హిందుస్థాన్‌ని ముందుకు నడిపిడ్తున్న సేవా ఋషిగా మన ప్రధాని కనిపిస్తున్నాడు.

*యం. యన్. సూర్యనారాయణ,* విజయవాడ.

# సైడు కాలువలపై మెట్లు తొలగించాలి

కోవూరు నియోజకవర్గంలోని విడవలూరులో ఎన్‌టిఆర్ కూడలి రోడ్డు ఎదురుగా ఉన్న బాలాజీ నర్సింగ్‌హోమ్ రోడ్డు, కృష్ణమూర్తి హాస్పిటల్‌కు ఎదురుగా సైడుకాలువల మీద విచ్చలవిడిగా ర్యాంప్‌లు, సిమెంట్‌తో మెట్లు నిర్మించడంతో కాలువ బ్లాక్ అయిపోయింది. సైడుకాలువల్లో పూడికతీత పనులకు ఇవి తీవ్ర అవరోధంగా ఉన్నాయి. చెత్త, ఇతర వ్యర్థాల తొలగింపుకు వీలు లేకుండా సైడుకాలువకు అవరోధంగా ఉన్న ర్యాంపులు, మెట్లను తొలగించి ఈ కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసేందుకు వీలు కల్పించేలా జిల్లా పంచాయతి అధికారి తగు చొరవ తీసుకోవాలని కోరుతున్నాము.

*అనురాగ్‌లక్ష్మి,* విడవలూరు.

**ఒకపక్క కరోనా.. మరోపక్క కొత్త కరోనా వస్తుందేమోనన్న భయం జిల్లా ప్రజానీకాన్ని గజగజ వణికిస్తుంటే..ఇప్పుడు చలిపులి కూడా వాటితో చేరిపోయి జనాన్ని బెంబేలెత్తిస్తోంది. చలికాలం చలిగా ఉండడం మామూలే అయినా.. మరీ ఇంత చలిగా ఉండడం చాలాకాలం తర్వాత ఇదే. లాక్‌డౌన్‌తో రుతువులు కూడా సక్రమంగా వస్తున్నాయి. పాతకాలపు రోజుల్లోలాగా సాయంత్రమైతే చలి వణికిస్తోంది. తెల్లారి తొమ్మిదవుతున్నా చలి తగ్గడం లేదు. ఈ చలితో ఇలాంటి వణుకు మాత్రమే కాక.. ప్రమాదాలు కూడా పొంచిఉన్నాయి. కరోనా జాగ్రత్తలతో పాటు, పొగమంచు జాగ్రత్తలు కూడా తీసుకోవడం ఇప్పుడు తప్పనిసరి అవుతోంది. అధికారగణం అప్రమత్తమై ప్రజలు, వాహనదారులు ప్రమాదాలబారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంది.**

# కమ్మేస్తున్న మంచు.. ప్రమాదాల్లో ముంచు!



## వాహనదారులూ!.. పొగమంచుతో జర జాగ్రత్త!..

గత కొద్దిరోజులుగా వాతావరణం బాగా మారిపోయింది. మొన్నమొన్నటిదాకా నివర్ తుఫాన్‌తో పాటు భారీవానలు దంచి కొట్టాయి. వానలు వరదలు తగ్గాక.. మళ్ళీ ఇప్పుడు చలికాలం జనాన్ని బెంబేలెత్తిస్తోంది. సాయంత్రమైతే చాలు చలిగాలులు వీస్తున్నాయి. రాత్రివేళైతే ఇక బయటకు వెళ్ళలేనంతగా చలి. రాత్రి 7 నుంచి ప్రారంభమై..ఉదయం 8 గంటల దాకా చలితో పాటు దట్టమైన పొగమంచు ఆవరిస్తోంది. నింగీ నేలా ఒక్కటే అయిపోయినట్లుగా ఎటుచూసినా ఒకటే పొగమంచు. ఎక్కడ చూసినా పొగమంచు కమ్ముకుని ఉండడంతో జిల్లాలో జనజీవనం చలి జీవనంగా మారింది.

### అసలే చలికాలం.. ఆపై వ్యాధులు

అసలే చలికాలం కదా.. ఈ చలి కాలం కనీసం మరో రెండు నెలలైనా ఉంటుంది. గత కొద్దిరోజులుగా వాతావరణం మారిపోవడంతో చిన్నపిల్లలకు దగ్గులు, తుమ్ములు, జ్వరాలు వంటి సీజనల్ వ్యాధులు ఎక్కువైపోయాయి. ఏ ఆసుపత్రి చూసినా అనారోగ్యంతో బాధపడుతున్న చిన్నపిల్లలతో నిండిపోతున్నాయి. ఊళ్ల మీద మంచుదుప్పటి కప్పుకున్నట్లుగా ఉంటోంది. ఇళ్ళల్లో దుప్పట్లల్లో ముడుక్కునే ముసలీముతకని కూడా చలి వణికించేస్తోంది. రోడ్ల పక్కన, చెట్లకింద, ఆరుబయట పడుకునే అభాగ్యులు ఎంతోమందిని చలి పులి మరింతగా భయపెడుతోంది.

### వాహనాలు నడపాలంటే అవస్థ


అంతేకాదు, బయట తప్పనిసరి ప్రయాణాలు పెట్టుకున్నోళ్ళని, నిత్యం వేలాదిగా వాహనాల రాకపోకల్లో ఉన్నోళ్ళని ఈ చలి బాగా ఇబ్బంది పెడుతోంది. ముఖ్యంగా రాత్రిపూట పొగమంచు ఆవరిస్తుండడంతో ఎదుట వచ్చే వాహనం కన్పించక ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణాలు చేయాల్సి వస్తోంది. రాత్రి నుంచి తెల్లవారి ఆరేడు గంటల దాకా పొగమంచు అంతటా దట్టంగా వ్యాపిస్తుండడంతో వేకువనే జిల్లాలోని అనేక గ్రామీణ ప్రాంతాల నుంచి నగరానికి, పట్టణప్రాంతాలకు వచ్చే వాహనాలు, వ్యాపారాలు చేసుకునేవారు, మార్కెట్లకు వచ్చి ఆకుకూరలు, కూరగాయలు తెచ్చే రైతులు ప్రయాణించే వాహనాలకు ఈ పొగమంచుతో అన్నీ ఇబ్బందులే. ఏమాత్రం ఏమరుపాటు జరిగినా వాహనాలకు ప్రమాదం తప్పదు అన్నట్లుగా ఉంది పరిస్థితి. చాలా దగ్గరికి వచ్చేదాకా ఎదుట నుంచి వచ్చే వాహనం కనపడకపోతుండడంతో వాహనదారులు పడే ఇక్కట్లు అన్నిన్ని కావు. జాతీయ రహదారుల మీద అత్యంత వేగంగా వచ్చే వాహనాలు, గ్రామీణప్రాంతాల్లోని రోడ్ల మీద, ఇతరత్రా ప్రమాదకరమైన మలుపులున్న ప్రాంతాల్లోనూ వాహనాలు నడపడం ఈ పొగమంచు వల్ల కత్తిమీద సాము లాగానే ఉంటోందంటూ వాహనదారులు ఆందోళన చెందుతున్నారు.

### పొగమంచుతో కష్టం

దీనికి తోడు రాత్రి వేళల్లో అడవి ప్రాంతాల్లో, పల్లె ప్రాంతాల్లో ఉన్న మూగ జీవాలు, వన్యప్రాణులు రోడ్లమీదికి వచ్చేస్తుండడంతో ఈ పొగమంచులో వాహనాలు నడపడం ఎంతో కష్టంగా ఉంది. రోడ్లమీద పడుకుని ఉండే ఆ చిన్న చిన్న మూగజీవాలు సరిగా కనిపించక ప్రమాదానికి గురవుతూ అటు వాటికి, ఇటు వాహనాలవారికి కూడా ప్రమాదకరంగా పరిణమిస్తోంది. ఈ పొగమంచులో వేగంగా వాహనాలు నడపడం ఎంతో ప్రమాదం. జిల్లాలోని అనేక రోడ్లు అటవీప్రాంతాల మీదుగా ఉన్నాయి. రోడ్లమీదంతా పొగమంచు కమ్ముకోవడంతో ఏ వైపునుంచి ఏ వాహనం వస్తుందో సరిగ్గా కనపడక.. కన్నుమూసి తెరిచేలోగా ఏ ప్రమాదమైనా జరగవచ్చని వాహనదారులు భయపడుతున్నారు.

### రోడ్లపై జాగ్రత్తలు తెలిపే బోర్డులు ఏవీ?....

పొగమంచు కమ్ముకొస్తున్న ఈ రోజుల్లో రోడ్లమీద వాహనదారులకు బాగా కనిపించేవిధంగా అప్రమత్తంగా ఉండేలా సంబంధిత అధికారులు జాగ్రత్తలు తెలియజేసే బోర్డులను వెంటనే ఏర్పాటు చేయాల్సి ఉంది. రోడ్లమీద, జాతీయరహదారుల మీద, గ్రామీణ పట్టణ నగర ప్రాంతాల్లో రోడ్ల మలుపుల వద్ద ప్రమాదం పొంచి ఉంటోంది. రాత్రివేళల్లో ప్రమాదకరమైన రోడ్ల మలుపుల వద్ద ప్రమాదాలను నివారించేందుకు విద్యుత్‌దీపాలను ఏర్పాటుచేయడమో లేదా ఇతరత్రా ముందుజాగ్రత్తలు తీసుకోవడమో చేయాల్సి ఉందని వాహనదారులు కోరుకుంటున్నారు. వన్యప్రాణులు రోడ్లమీదకి వస్తున్న ప్రాంతాల్లో రోడ్లకు ఇరువైపులా కంచెలు ఏర్పాటుచేస్తే ప్రమాదాలను కొంతమేరకైనా నివారించవచ్చు. జిల్లా ఉన్నతాధికారులు వెంటనే అప్రమత్తమై సంబంధిత అధికారులను, నిపుణులను సమావేశపరచి తక్షణ చర్యలు తీసుకోవాలని, ఈ సీజనల్ మంచు కష్టాల్లో వాహనదారులు, ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా తీసుకోవాల్సిన ఏర్పాట్లను పరిశీలించి వెంటనే అమలుచేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.




## కరోనా టీకా ఇచ్చేందుకు సిద్ధంగా ఉండండి

### - జిల్లా కలెక్టర్

జిల్లాలో త్వరలోనే కరోనా టీకా ఇచ్చేందుకు సంబంధిత అధికారులంతా సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ చక్రధర్ బాబు ఆదేశించారు. గతనెల 29న ఆయన నెల్లూరులోని డిఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయానికి వచ్చి కోవిడ్ వ్యాక్సిన్ నిల్వచేసే కోల్డ్ చైన్‌రూమ్‌ని పరిశీలించారు టీకా కార్యక్రమానికి వైద్యాధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో పరిశీలించారు. ప్రస్తుతం జిల్లాలో 16లక్షల డోసుల వ్యాక్సిన్ నిల్వచేయడానికి సదుపాయాలున్నాయని, ఇంకా మరిన్ని కూలింగ్ మిషన్స్ ఉంటే నిల్వ సామర్థ్యం పెంచవచ్చని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. తొలిదశలో సుమారు 28వేల మందికి టీకా వెయ్యడానికి, రెండోదశలో మరో 50వేల మంది ఫ్రంట్‌లైన్ వారియర్స్‌కి టీకా ఇవ్వడానికి ఏర్పాట్లు చేయాలని, తొలిదశ టీకా ప్రారంభమయ్యే సమయానికే జిల్లాలోని 30లక్షల జనాభాకు టీకా వేసేందుకు సిద్ధం కావాలని కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట జాయింట్ కలెక్టర్ ఎన్.ప్రభాకర్‌రెడ్డి, ఎస్పీ భాస్కర్‌భూషణ్, మునిసిపల్ కమిషనర్ దినేష్‌కుమార్, డిఎంఅండ్‌హెచ్‌ఓ రాజ్యలక్ష్మి తదితరులున్నారు.







ఉత్తరక్రియలు

సేవాతత్పరుడు, నిరాడంబరుడు
ఎందరికో మార్గదర్శకుడు, స్నేహబాంధవుడు
శ్రీ కోట శింగారెడ్డి గారు
(రాధాకృష్ణ రైస్‌మిల్, అల్లూరు)
తే. 24.12.2020దిన పరమపదించినారు.
వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని
భగవంతుని ప్రార్థిస్తూ..

ఇట్లు : కోట చంద్రారెడ్డి - కుమారుడు

ఉత్తరక్రియలు: తే. 07.01.2021ది గురువారం
అల్లూరుపేటలోని మా స్వగృహమునందు జరుగును.
కావున తెలియజేయడమైనది.

### నష్టపోయిన రైతన్నలకు
# సాయం అందించాలి
**కలెక్టర్‌కు జనసేన నాయకుల వినతి**



ఇటీవల నివర్ తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతన్నలకు ప్రభుత్వం వెంటనే సాయం చేయాలని, ఎకరానికి 35వేలు, తక్షణ సాయంగా 10వేల రూపాయలు అందించాలని జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యుడు మనుక్రాంత్‌రెడ్డి డిమాండ్ చేశాడు. జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ పిలుపుతో 'జై కిసాన్' కార్యక్రమంలో భాగంగా నెల్లూరు కలెక్టరేట్ వద్ద గతనెల 27న జనసేన నాయకులు, కార్యకర్తలు ఆందోళన చేశారు. నివర్ తుఫాన్ బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫల మైందని విమర్శించారు. బాధిత రైతులకు వెంటనే సాయం అందించా లంటూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. జిల్లా జనసేన నాయకుడు మనుక్రాంత్‌తో పాటు రాష్ట్ర అధికార ప్రతినిధి కూసుంపూడి శ్రీనివాసులు, నాయకులు కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, కొట్టే వెంకటేశ్వర్లు, కిషోర్, శ్రీనివాసరెడ్డి, డాక్టర్ అజయ్, మనోహర్ తదితరులతో పాటు పలు ప్రాంతాల నుంచి వచ్చిన జనసేన నాయకులు పాల్గొన్నారు.

# ఆ రోజులెంత మధురమో కదా!
**- ఆర్‌ఎస్‌ఆర్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం**

తాము బడిచదువులు చదువుకున్న ఆ రోజులు ఎంత మధురమో కదా అనుకుంటూ నాటి జ్ఞాపకాలను వారు గుర్తుకు తెచ్చుకుంటూ ఎంతగానో ఆనందించారు. ఆనాటి ముచ్చట్లు చెప్పుకుంటూ మైమరచి పోయారు. ప్రస్తుతం ఉద్యోగాల్లో, వ్యాపారాల్లో ఎక్కడెక్కడో స్థిరపడిన ఆ పూర్వ విద్యార్థులంతా ఆత్మీయంగా మళ్ళీ బడికి వచ్చి సమావేశం కావడంతో ఆ పాఠశాల కళకళలాడింది. గతనెల 27న నెల్లూరు నగరం లోని ఆర్‌ఎస్‌ఆర్‌ఎం ఉన్నత పాఠశాలలో 2012-13 సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న విద్యార్థులంతా సమావేశమయ్యారు. చిన్ననాటి స్నేహితులతో కలిసి నాటి మధురస్మృతులను జ్ఞాపకం చేసుకుని సంతోషించారు. ఆ తర్వాత తమకు విద్యాబుద్ధులు చెప్పిన అయ్యవార్లను ఆహ్వానించి, వారికి ఎంతో ఆత్మీయంగా సన్మానాలు చేసి కృతజ్ఞతలు చెప్పుకున్నారు. తమ శిష్యుల ఆనందం చూసి గురువులు ఎంతో సంతో షించారు. ఉపాధ్యాయులు సతీష్‌కుమార్, శ్రీనివాసులురెడ్డి, సురేష్‌బాబు, రామ్మూర్తి, నాగేశ్వరరావు, బాలబ్రహ్మాచారితో పాటు పూర్వ విద్యార్థు లంతా ఈ ఆత్మీయ సమ్మేళనంలో ఆనందంగా పాల్గొన్నారు.

## నెల్లూరు కబుర్లు

### రైతుల పథకాలు
# ప్రజల ముంగిళ్ళకు చేరుస్తాం
**- డిసిసిబి ఛైర్మన్ ఆనం విజయకుమార్‌రెడ్డి**



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రైతుల సంక్షేమం కోసం ప్రవేశపెడుతున్న పథకాలను రైతుల ముంగిళ్ళకు చేర్చేందుకు డిసిసిబి ఎంతగానో కృషిచేస్తోందని జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ (డిసిసిబి) ఛైర్మన్ ఆనం విజయకుమార్‌రెడ్డి చెప్పారు. గతనెల 28న నెల్లూరులోని డిసిసిబి ఆవరణంలో ఆయన 2021 కొత్త సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడుతూ, 2021 ఆర్థిక సంవత్సరంలో డిసిసిబి 330 కోట్ల డిపాజిట్ల సేకరణను లక్ష్యంగా పెట్టుకుందన్నారు. నాబార్డు సహకా రంతో రైతులకు అందుబాటులో ఉండేందుకు రెండు మొబైల్ ఏటిఎం వాహనాలను ప్రారంభించామని, నాబార్డు ద్వారా లభించే ప్రోత్సాహంతో రైతులకు అన్నిరకాల రుణాలను ఇస్తామని తెలిపారు. బ్యాంకు అభివృద్ధికి కృషిచేస్తున్న సిబ్బందికి, అధికారులకు ఆయన నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిఇఓ కెవి రమణారెడ్డి, డిజిఎంలు ఉషారాణి, నాగేంద్రకుమార్‌తో పాటు ఉద్యోగ సంఘాల నాయకులు సిహెచ్ శ్రీనివాసరావు, సిహెచ్ సుబ్బారెడ్డి, కె.చంద్రశేఖర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

### బిజెవైఎం రాష్ట్ర నేతగా
# నెల్లూరీయుడు

భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యదర్శిగా నెల్లూరు రూరల్‌కు చెందిన సూరపనేని కృష్ణచైతన్య ఎంపికయ్యాడు. తన నియామకానికి సహకరించిన బిజెపి రాష్ట్ర అధ్య క్షుడు సోము వీర్రాజుకు, బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షుడు కేతినేని సురేంద్ర మోహన్‌కు, బిజెపి నెల్లూరు పార్ల మెంట్ నియోజకవర్గం అధ్యక్షుడు భరత్‌కుమార్‌యాదవ్‌కు ఆయన తన కృతజ్ఞతలు చెప్పాడు.

### ఇళ్ళ పన్నులు తగ్గించండి

ఇళ్ళ పన్నులు తగ్గించాలంటూ సింహపురి పౌర సమాఖ్య జిల్లా కన్వీనర్ మాదాల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశాడు. ఇళ్ళ పన్నులు ఇష్టానుసారం పెంచడం దారుణ మంటూ గత నెల29న నెల్లూరు లోని 24వ డివిజన్ సచివాలయం ఎదుట సమాఖ్య ఆధ్వర్యంలో నాయకులు నిరసన చేపట్టారు.

● కాలధర్మం
# కోట శింగారెడ్డి



రాధాకృష్ణ రైస్‌మిల్ యజ మాని కోట శింగారెడ్డి తన 92వ యేట డిసెంబర్ 24వతేదీ తుది శ్వాస విడిచాడు. నెల్లూరు జిల్లా అల్లూరుపేటలో రైతు కుటుంబానికి చెందిన ఆయన రైస్ మిల్లు శింగా రెడ్డిగా ప్రసిద్ధి. సేవామూర్తిగా తన దానధర్మాలతో చాలామందిని ఆదుకోవడమే కాకుండా మంచి స్నేహశీలిగా, ఆదర్శప్రాయుడిగా మార్గదర్శ కుడిగా ఆయనకు పేరుంది. శింగారెడ్డికి ఇద్దరు కుమారులు కాగా పెద్ద కుమారుడు మస్తాన్‌రెడ్డి 2020, జూన్‌8న కన్ను మూశాడు. రెండవకుమారుడు చంద్రారెడ్డి (కెసిఆర్) పారిశ్రామిక వేత్తగా హైదరాబాదులో స్థిర పడ్డాడు. ఒకే ఏడాది ఇద్దరు పెద్ద దిక్కులను కోల్పోయిన కోట కుటుంబసభ్యులకు ప్రగాఢ సాను భూతిని తెలుపుతోంది 'లాయర్'.

### శ్రమదానం చేశారు..
# రోడ్డును బాగుచేసుకున్నారు
**వివిఎస్‌యు ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్ల సేవాభావం**



సేవాభావంలో ముందుండే వివిఎస్‌యు ఎన్‌ఎస్‌ఎస్ వలం టీర్లు ఇటీవల దెబ్బ తిన్న తమ విశ్వవిద్యా లయం మట్టిరోడ్డును తామే బాగు చేసుకుని అందరి అభినంద నలు అందుకున్నారు. నెల్లూరు సమీపంలోని కాకుటూరు వద్ద ఉన్న విక్రమసింహపురి విశ్వవిద్యాలయం (వివిఎస్‌యు) మట్టిరోడ్డు ఇటీవల నివర్ తుఫాన్ ధాటికి దెబ్బతిని మరమ్మతులకు గురై వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉండేది. ఆ రోడ్డును 'హెల్ప్ ది నీడ్' బృందం, ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు కలసి శ్రమదానం చేసి బాగు చేసుకున్నారు. దీంతో వివిఎస్‌యు వీసీ సుదర్శనరావు వారి సేవలను అభినందించారు. ఎంతో బాధ్యతగా వారు ఇలా శ్రమదానం చేసి రోడ్డు బాగుచేయడం అందరికీ స్ఫూర్తి దాయకమన్నారు. వివిఎస్‌యు సందర్శనకు వచ్చిన మౌలానా అజాద్ జాతీయ ఉర్దూ యూనివర్శిటీ ఉపకులపతి ఆచార్య ఎస్‌ఎం రహమతుల్లా కూడా ఈ సందర్భంగా ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లను అభినందించారు. వివిఎస్‌యు ఎన్‌ఎస్‌ఎస్ విభాగాన్ని, ఇటీవల ఎన్‌ఎస్‌ఎస్ ఉత్తమ అవార్డును సాధించిన పార్థసారథిని అందరూ మెచ్చు కున్నారు. ఈ కార్యక్రమంలో వివిఎస్‌యు రెక్టార్ ప్రొ.చంద్రయ్య, రిజిస్ట్రార్ డా.ఎల్‌వి కృష్ణారెడ్డి, ప్రిన్సిపాల్ సుజా ఎస్ నాయర్, డా.సాయిప్రసాదరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టిఎన్‌ఎస్‌ఎఫ్ ధర్నాందోళన




ప్రైవేట్, ఎయిడెడ్ కళా శాలల్లో చదువు తున్న పీజీ, ఇంటిగ్రేటెడ్ డిగ్రీ, సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల విద్యార్థులకు జగనన్న వసతి దీవెన, విద్యా దీవెన పథకాలు వర్తించబోవంటూ ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జిఓ నెం.77ను వెంటనే రద్దు చేయాలంటూ గతనెల 27న టిఎన్‌ఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక విఆర్‌సి సెంటర్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం ఎదుట ధర్నాందోళన నిర్వహించారు. కొద్దిసేపు రోడ్డుపై బైఠాయించారు. టిఎన్‌ఎస్‌ఎఫ్ నెల్లూరు పార్లమెంట్ విభాగం అధ్యక్షుడు ప్రణయ్‌కుమార్‌రెడ్డి, నగర అధ్యక్షుడు ఆశిక్ ఆలీఖాన్ తదితరులు మాట్లాడుతూ అర్హులైన విద్యార్థులందరికీ ఆ పథకాలు వర్తింపజేయాలని కోరారు. గతంలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలో కేజీ నుంచి పీజీ దాకా పేదవిద్యార్థు లకు ఉచితంగా ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు ఏర్పాటుచేస్తామని హామీ ఇచ్చారని, అయితే ఇప్పుడు పేద విద్యార్థులకు ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులకు పీజీ విద్య దూరం చేసేవిధంగా ఈ జీఓ ఉందని విమర్శించాడు. టిఎన్‌ఎస్‌ఎఫ్ నాయకులు నవీన్, రామకృష్ణ, రాకేష్‌రెడ్డి, జీవన్‌కుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్పస్వామి నగరోత్సవం



నెల్లూరు అయ్యప్పగుడిలో గతనెల 27న స్వామివారికి విశేష పుష్పా లంకరణలు చేసి నేత్రపర్వంగా నగరోత్సవం నిర్వహించారు. అయ్యప్పగుడి నుంచి దర్గామిట్టలోని శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయం దాకా నగ రోత్సవం సందడిగా జరిగింది. చిన్నారులు సంప్రదాయబద్ధంగా శాస్త్రీయ నృత్యాలు చేస్తూ ఈ ఉత్సవంలో పాల్గొన్నారు. రాత్రి అయ్యప్పగుడిలోని 18 మెట్లను అలంకరించి స్వామివారికి పడిపూజ చేశారు. అయ్యప్పస్వామి సేవాసమాజం కార్యదర్శి జి.శేషగిరిరావు తదితరులు పర్యవేక్షించారు.






# ఎట్టకేలకు పేదింటి కల సాకారం

## జిల్లాలో లక్షా 70వేల మందికి ఇళ్ళ పట్టాలు

ఎట్టకేలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పట్టిన పట్టు విడవకుండా పేదలకు సొంతింటి కల సాకారం చేద్దామని చేసిన కృషి ఫలితంగా జిల్లాలో ఎంతోమంది పేదలకు ఇళ్ళ పట్టాలు అందుతుండడంతో పేదప్రజల్లో సంతోషం వెల్లువెత్తుతోంది. దాంతోపాటు అర్హులందరికీ ఇంటిస్థలంతో పాటు ఇల్లు కూడా త్వరలోనే మంజూరు కానుండడంతో లబ్దిదారులంతా సిఎం జగన్‌కు మనసారా కృతజ్ఞతలు చెప్తున్నారు. నవరత్నాల పథకాల్లో భాగంగా జిల్లాలో తొలివిడతగా ఇంత భారీగా లక్షా 73వేలా 816 మంది పేదలకు ఇళ్ళ పట్టాలందించే కార్యక్రమం ప్రారంభం కావడం జిల్లా చరిత్రలోనే తొలిసారి కావడం విశేషం.

గతనెల 25వతేదిన పట్టాల పంపిణీ కార్యక్రమం మొదలైంది. జనవరి 15వ తేది వరకు కొనసాగుతుంది. ఇందుకోసం జిల్లావ్యాప్తంగా 1477 లేఅవుట్లను సిద్ధం చేశామని, దాదాపు 646 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి పూర్తిస్థాయిలో ఆ లేఅవుట్లను అభివృద్ధి చేశామని జిల్లా కలెక్టర్ కెవిఎన్ చక్రధర్‌బాబు గతనెల 27న జడ్పీ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో పేర్కొన్నారు. జిల్లాలోని 10 నియోజకవర్గాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు లబ్దిదారులకు ఇళ్ళ పట్టాలను అందిస్తున్నారని, జిల్లాకు చెందిన మంత్రులు డాక్టర్ అనిల్‌కుమార్‌యాదవ్, మేకపాటి గౌతంరెడ్డిలు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఎంతగానో సహకరిస్తున్నారని, ఈ ప్రక్రియ అంతా పారదర్శకంగా చేపడుతున్నామని, కేటాయించిన స్థలం పట్ల లబ్దిదారుడు సంతృప్తిచెందితేనే పట్టా ఇస్తున్నామని, ఎలాంటి అసౌకర్యం లేకుండా వారు ఇళ్ళు కట్టుకునేందుకు వీలుగా లేఅవుట్లను కూడా అభివృద్ధి చేశామని తెలిపారు. ఇంకా అర్హులైన లబ్దిదారులెవరికైనా ఇళ్ళ స్థలాలు రాకుంటే సచివాలయాలకు వెళ్ళి దరఖాస్తు చేసుకోవాలని ఆయన చెప్పారు.

# కాంగ్రెస్‌తోనే దేశాభివృద్ధి సాధ్యం

## డిసిసి అధ్యక్షుడు చేవూరు



కాంగ్రెస్ పార్టీతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చేవూరు దేవకుమార్‌రెడ్డి అన్నాడు. కాంగ్రెస్ పార్టీ 136వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గతనెల 28న నెల్లూరులోని ఇందిరాభవన్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపి నియంతృత్వధోరణితో వ్యవహరిస్తోందని, రైతులకు వ్యతిరేకంగా బిజెపి చేసిన నల్లచట్టాల వల్ల దేశవ్యాప్తంగా రైతులు సంక్షోభంలో పడ్డారని ఆందోళన వ్యక్తం చేశాడు. ఇప్పటికైనా కేంద్రం రైతులకు ఉపయోగపడని ఆ చట్టాలను ఉపసంహరించుకోవాలన్నాడు. తొలుత మాజీప్రధాని ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు కొండా అనిల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించి మిఠాయిలు పంచారు. నగర కాంగ్రెస్ అధ్యక్షుడు ఉడతా వెంకట్రావ్, నాయకులు బాలసుధాకర్, భవానీ నాగేంద్రప్రసాద్, షేక్ ఫయాజ్, యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు పప్పర్తి గణేష్‌బాబు, ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు షేక్ కరిముల్లా, మైనార్టీ విభాగం అధ్యక్షుడు షేక్ అల్లావుద్దీన్, డిసిసి ప్రధాన కార్యదర్శులు మావులూరు సురేష్‌బాబు, ఎన్ రాజేష్‌రెడ్డి, షేక్ హుస్సేన్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

# సీఎంను కలిసిన సంజీవయ్య



గతనెల 28న రేణిగుంట విమానాశ్రయానికి వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని సూళ్ళూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య గౌరవపూర్వకంగా కలుసుకుని పూల బొకే ఇచ్చి స్వాగతం పలికారు. చిత్తూరుజిల్లా, శ్రీకాళహస్తి మండలం, ఊరందూరు గ్రామంలోని పేదలకు ఇళ్లపట్టాలు అందజేసేందుకు సిఎం జగన్ వచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ముఖ్యమంత్రిని కలిసి సూళ్ళూరుపేట నియోజకవర్గంలోని పలు సమస్యలను సీఎం దృష్టికి తీసుకువచ్చారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల అభివృద్ధికి అవసరమైన నిధులు విడుదల చేయాలని ఆయన సీఎంకు విన్నవించారు.

### వెరుబొట్లపల్లిలో

# భారీగా మద్యం, గుట్కాలు

## 10 లక్షల సరుకు దొరికింది

జిల్లాలో అక్రమ మద్యం నిల్వలపై, వాటి విక్రయాలపై స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (ఎస్ఇబి) విరుచుకుపడుతోంది. ఎక్కడికక్కడ తనిఖీలు చేస్తూ మద్యం అక్రమాలకు చెక్ పెడుతోంది. తాజాగా గతనెల 28వ తేది రాత్రి కలువాయి మండలంలోని వెరుబొట్లపల్లి గ్రామంలో ఎస్ఇబి అదనపు ఎస్పీ శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో అధికారులు ఆ గ్రామానికి చెందిన ఎ.వెంకటేశ్వర్లు, ఆయన కొడుకు రవితేజ ఇళ్లల్లో తనిఖీలు చేసి అక్కడున్న దాదాపు పది లక్షల విలువచేసే మద్యాన్ని, నిషేధిత గుట్కాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ మద్యాన్ని వాళ్ళు కర్నాటక నుంచి తెచ్చి ఇక్కడ విక్రయిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ దాడుల్లో సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లుతోపాటు సిఐలు బాలకృష్ణ, శ్రీనివాసులు, కలువాయి ఎస్ఐ ఆంజనేయులు పాల్గొన్నారు.

### ఆర్అండ్‌బి ఎస్ఇగా

# భరత్‌రత్నం

నెల్లూరు ఆర్అండ్‌బికి ఇన్‌చార్జి ఎస్ఇగా ఏలూరులో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న భరత్‌రత్నంను నియమిస్తూ ఆ శాఖ ముఖ్య కార్యదర్శి కృష్ణబాబు గతనెల 28న ఉత్తర్వులిచ్చారు. ఆయన త్వరలో బాధ్యతలు తీసుకుంటారు.






### ఇళ్ల పట్టాలతో..

# ఇంటింటా పండుగ

## - కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సారధ్యంలో, వైకాపా ప్రభుత్వం చేపట్టిన పేదలకు ఇళ్ళపట్టాల పంపిణీ కార్యక్రమంతో ఇంటింటా పండుగ వెల్లివిరుస్తోందని, ముందుగానే సంక్రాంతి వచ్చిందంటూ పేదలు ఎంతో సంతోషపడుతున్నారని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి అన్నారు. గతనెల 28న ఆయన కోవూరు మండలంలోని పాటూరు, గంగవరం గ్రామాల్లో ఇళ్లపట్టాల పంపిణీలో పాల్గొని మాట్లాడుతూ ఇంతటి గొప్ప పథకాలను ప్రజలకు చేరువచేసిన సిఎం జగన్మోహన్‌రెడ్డి ధన్యులని, టిడిపి ప్రభుత్వంలా తమది మాటల ప్రభుత్వం కాదని, ప్రజలకు చెప్పింది చేసే చేతల ప్రభుత్వమని, ఈ ప్రజాసంక్షేమ పథకాలు చూసి చంద్రబాబు తట్టుకోలేక వైకాపాపై లేనిపోని విమర్శలు చేస్తున్నాడని దుయ్యబట్టారు. విజయ డెయిరీ ఛైర్మెన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, డిసిఎంఎస్ ఛైర్మెన్ వీరి చలపతి, డిఎఏసి ఛైర్మెన్ నిరంజన్‌బాబురెడ్డి, నలుబోలు సుబ్బారెడ్డి, పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, నరసింహులురెడ్డి పాల్గొన్నారు.














## వరద తగ్గినా..

# ఇంకా 'గండ్లు' పూడ్చరా?..

### మాజీమంత్రి సోమిరెడ్డి



వరదలొచ్చి తగ్గిపోయినా పెన్నా బ్యారేజీ వద్ద పడిన గండ్లకు మాత్రం ఇంకా మరమ్మతులు చేయకపోవడం ఏమిటంటూ మాజీమంత్రి, టిడిపి నాయకుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విమర్శించాడు.

గతనెల 27న ఆయన నెల్లూరులోని పెన్నా బ్యారేజ్ వద్ద వరదగండ్లను పరిశీలించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్‌లో వరదలొస్తే ఈ గండ్లు పూడ్చడానికి ఇంకా ఎంత సమయం కావాలని ప్రశ్నించాడు. ఈ ఆనకట్ట పరిధిలో జాఫర్‌సాహెబ్ కాలువ, కోడూరు, కృష్ణపట్నం, వల్లూరు, సర్వేపల్లి కాలువల కింద దాదాపు లక్షా 20వేల ఎకరాల ఆయకట్టు ఉందని, ఇంత ముఖ్యమైన ఆనకట్ట విషయంలో నిర్లక్ష్యం పనికిరాదన్నాడు. తమ ప్రభుత్వ హయాంలో ఇలాంటి సమస్యలు వచ్చినప్పుడు వెంటనే మరమ్మతులు చేయించేవాళ్ళమన్నాడు. ఇటీవల కురిసిన వానలకు నారుమళ్లు నారేతలు దెబ్బతిని రైతులు నష్టపోయారని, మళ్ళీ నార్లు పోసుకునేందుకు సిద్ధం కావాలంటే నీళ్లు లేవని రైతుల అవస్తలు పడుతున్నారని, స్థానికుడైన నీటిపారుదల మంత్రి ఇక్కడే కూర్చుని పనులు చేయించకపోతే ఎలా అని ఆయన ప్రశ్నించాడు. ఈ ఆనకట్ట కింద మెజార్టీ ఆయకట్టు సర్వేపల్లి నియోజకవర్గంలో ఉందని, డబుల్ డిగ్రీ.. అన్నీ నాకే తెలుసు అని చెప్పే ఎమ్మెల్యేకి రైతుల కష్టాలు కనిపించడం లేదా, ఎమ్మెల్యేలు ఉండేది మమ్మల్ని తట్టి మిమ్మల్ని మీరు పొగుడుకోవడానికా అని ఆయన విమర్శించాడు. టిడిపి హయాంలో రైతుల శ్రేయస్సే లక్ష్యంగా పనిచేశామని, ఇప్పుడు వైకాపా ప్రభుత్వంలో రైతులపై శ్రద్ధ లేదని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశాడు. పంటలు పండితే గిట్టుబాటు ధర ఇప్పించలేరు. వరదలొస్తే సక్రమంగా స్పందించలేరు. వైకాపా నాయకులకు గానీ, అధికారులకు గానీ ఎవరికైనా సరే రైతులంటే ఇంత నిర్లక్ష్యం తగదన్నాడు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు షేక్ అబ్దుల్ అజీజ్, పెళ్ళకూరు శ్రీనివాసులురెడ్డి, ఆనం వెంకటరమణారెడ్డి, పి.చెంచలబాబుయాదవ్, బొమ్మి సురేంద్ర, రాధాకృష్ణమ నాయుడు, ప్రభాకర్‌రెడ్డి, పనబాక భూలక్ష్మి, కాకర్ల తిరుమలనాయుడు పాల్గొన్నారు.

## పనబాక లక్ష్మిని

# గెలిపించండి

### - మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్



తిరుపతి పార్లమెంట్ ఉప ఎన్నికల్లో టిడిపి అభ్యర్ధి పనబాక లక్ష్మిని భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ పార్టీ నాయకులు కార్యకర్తలను కోరాడు.

ఇటీవల గూడూరులో నియోజకవర్గ స్థాయి టిడిపి సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పాశం మాట్లాడుతూ అందరూ సమన్వయంతో పనిచేసి టిడిపి అభ్యర్థిని గెలిపించాలన్నాడు. అనంతరం పార్టీ వార్డు, గ్రామ, మండల కమిటీలు, అనుబంధ కమిటీల ఏర్పాటుచేసి ఆ కమిటీల నాయకులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీమంత్రి అమరనాథ్‌రెడ్డి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, పార్టీ ఎన్నికల పరిశీలకులు పెళ్ళకూరు శ్రీనివాసులురెడ్డి, కరిముల్లా, జయప్రకాష్, రెడ్యం సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కోవిడ్ నిబంధనలు పాటించని కళాశాలలపై

# చర్యలు తీసుకోవాలి

### - ఏబివిపి డిమాండ్




ఆర్టీవో కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న ఏబివిపి విద్యార్థి సంఘం నాయకులు

గూడూరు పట్టణంలోని పలు కళాశాలల యాజమాన్యాలు కోవిడ్ నిబంధనలు పాటించకుండా సూళ్లూరుపేట నుండి గూడూరుకు ఒకే బస్సులో ఎక్కువ మంది విద్యార్థులను ఎక్కించుకుని వస్తున్నారని, దీంతో కోవిడ్ వ్యాప్తి చెంది విద్యార్థులు ఇబ్బందిపడే అవకాశం ఉందని తల్లిదండ్రులు వాపోతున్నారని, ఇకనైనా అధికారులు కోవిడ్ నిబంధనలు పాటించని ఆ కళాశాలలపై తగు చర్యలు తీసుకోవాలని ఏబివిపి జిల్లా నాయకుడు మనోజ్ డిమాండ్ చేశాడు. ఈ విషయంపై తొలుత పట్టణంలోని ఆర్టీవో కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి ఆర్టీవో మల్లికార్జున్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఏబివిపి నాయకులు కార్తీక్, చిన్న ఉపేంద్ర, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



వాకాడు మండలం, ఎర్రగట్టపల్లి గ్రామంలో ఇటీవల పేదలకు ఇళ్ళ పట్టాలు పంపిణీ చేస్తున్న గూడూరు సబ్‌కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, పక్కన వైకాపా నాయకులు భక్తవత్సలరెడ్డి, వాకాడు ఎమ్మార్వో, ఎంపిడివో తదితరులు



## గూడూరు డివిజన్ వార్తలు

# అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శ్రీకారం



గూడూరు ఎమ్మెల్యే డా.వెలగపల్లి వరప్రసాద్‌రావు కరోనాను జయించి వచ్చి, మరింత ఉత్సాహంగా గూడూరులో పలు అభివృద్ధికార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. కోటీ 60 లక్షల రూపాయలతో నిర్మించనున్న కొత్త కూరగాయల మార్కెట్‌కు గతనెల 29న ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ ఓబులేసు, వైకాపా సీనియర్ నాయకులు ఎల్లసిరి గోపాల్‌రెడ్డి, మీరారెడ్డిలతో పట్టణ అధ్యక్షుడు బొమిడి శ్రీనివాసులు, ముస్లిం మైనార్టీ నాయకులు మగ్దుమ్ మొహిద్దీన్, అన్నం మురళి, తాళ్ళూరు శ్రీనివాసులు, టౌన్ సిఐ దశరధరామారావు, ఎస్ఐలు సైదులు, బ్రహ్మానాయుడు తదితరులు పాల్గొన్నారు.

LIC
भारतीय जीवन बीमा निगम
LIFE INSURANCE CORPORATION OF INDIA
నెల్లూరు డివిజన్ ఎల్ఐసి అధికారులకు, గూడూరు బ్రాంచి మేనేజర్ మరియు స్టాఫ్‌కు, డెవలప్‌మెంట్ ఆఫీసర్లకు, ఏజంటుమిత్రులకు, పాలసీదారులకు, పట్టణశ్రేయోభిలాషులకు మరియు లయన్ మిత్రులకు
2021 ఆంగ్ల నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
మీ అందరి జీవితాలలో సంక్రాంతి వెలుగులు నింపాలని కోరుతూ...
మీ... Ln. మల్లెమాల మురళీరెడ్డి
Dist., Chairman(Girls Education)
Rtd., LIC Development Officer, Gudur Branch.





శుభాకాంక్షలు
రాష్ట్ర పంచాయతీరాజ్ డిప్లొమా ఇంజనీర్ల సంఘ గౌరవాధ్యక్షులు మరియు రాష్ట్ర ఉద్యోగసంఘ జె.ఎ.సి. వైస్‌చైర్మన్
షేక్ రియాజ్ అహమద్ గారికి
2021 నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు.
పంచాయతీరాజ్ డిప్లొమా ఇంజనీర్ల సంఘం
నెల్లూరుజిల్లా యూనిట్.

గూడూరు నియోజకవర్గ ప్రజలకు, అధికారులకు, కాంట్రాక్టర్లకు, పంచాయతీరాజ్ సిబ్బందికి
2021 నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
మీ...
కె.వి.రవీంద్రకుమార్
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్
పంచాయతీరాజ్, గూడూరు.



గూడూరు నియోజకవర్గ ప్రజలకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు
2021 నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు.
మీ..
చేవూరు విజయమోహన్‌రెడ్డి
మాజీ మండలాధ్యక్షులు
గూడూరు.



వనజాకృష్ణ కళ్యాణ మండపము ఏ/సి
గూడూరు.



2021 నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలతో...
మయూరి స్వీట్స్ & బేకరి
ఎన్.టి.ఆర్.షాపింగ్ కాంప్లెక్స్, పాత బస్టాండ్ దగ్గర, గూడూరు.
బ్రాంచీలు:
సంగం థియేటర్ దగ్గర, హాస్పిటల్ రోడ్డు, గూడూరు.
ప్రొప్రైటర్:
మయూరి శ్యామ్ యాదవ్
సెల్: 9948606664, 8885524000

మా ఖాతాదారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, గూడూరు ప్రాంత ప్రజానీకానికి
2021 నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
మీ..
వల్లంకొండ వెంకటసుబ్బయ్య
అధ్యక్షులు, చిల్లీస్ మర్చెంట్స్ అసోసియేషన్, గూడూరు.



# ధరలు బాదేస్తున్నాయి

- భగ్గుమంటున్న నిత్యావసర సరుకులు
- గోడుగోడు మంటున్న ప్రజలు




**కొత్తసంవత్సరం వచ్చేసింది.. ఇక పండగలే పండగలంటూ సంతోష పడుతున్న జనానికి ధరలు చుక్కలు చూపిస్తున్నాయి. పండుగలే అదునుగా ధరలు జనాన్ని బాదిపారేస్తున్నాయి. దీంతో జనం పడే బాధలు వర్ణణా తీతంగా ఉన్నాయి.**

'సంరద్లో సమారాధన' అన్నట్లుగా ధరలు ఈ పండుగరోజుల్లో జనాన్ని బాదిపారేస్తుండడం, ధరలెంతగా పెరుగు తున్నా వాటిని అదుపుచేసే నాధులు లేక పోవడంతో ప్రజలు ఆందోళన చెందు తున్నారు. జనవరి 1 నుంచి పండుగల వాతావరణంతో జనంలో ఆనందం ఉన్నా, మరోవైపు పెరిగిపోతున్న ధరలను చూసి సామాన్యులు బెంబేలెత్తిపోతున్నారు. నిత్యావసర సరుకులతో పాటు దాదాపు అన్ని రకాల వస్తువుల ధరలు భగ్గున మండిపోతున్నాయి. మార్కెట్లో ఏది తాకినా భగ్గుమంటోంది. పప్పులు, నూనెలు, కూర గాయల ధరలు ఇలా ఏది బట్టినా ఖరీదే. ఈ మండిపోతున్న ధరల్లో ఏం కొనాలో ఏం తినాలో.. ఎలా బతకాలో నిరుపేద లకు, సామాన్యులకు అర్థం కాని దుస్థితి. గత కొద్దిరోజులుగా నూనెల ధరలు మరీ భగ్గుమంటున్నాయి.

### ధరలపై నియంత్రణ ఏదీ?...

మార్కెట్లో రకరకాల వంటనూనెలు అందుబాటులో ఉన్నా అన్నీ కూడబలుక్కు న్నట్లుగా వాటి ధరలు పెరిగిపోయాయి. ధరలపై నియంత్రణ ఉండడం లేదు. వంట చేయాలంటే నూనెలు తప్పకుండా కావాలి కనుక అవి ప్రజలకు నిత్యావసరం కావడంతో దుకాణాల్లో ఎవరిష్టం వచ్చి నట్లు వారు ధరలు పెంచేసున్నారంటూ సామాన్యులు లబోదిబోమంటున్నారు. మొన్నటిదాకా 80 రూపాయలున్న నూనెల ధరలు ఇప్పుడు 100 నుంచి 135 రూపాయల దాకా పెరిగిపోయాయని, అన్ని రకాల వస్తువుల ధరలు ఇదేవిధంగా మండిపోతున్నాయని, చుక్కలు చూపిస్తున్న ఈ ధరల మధ్య ఇక పండుగలేమి చేసు కోగలమని ప్రజలు వాపోతున్నారు. ప్రభుత్వం, జిల్లా ఉన్నతాధికారులు ఇకనైనా మార్కెట్లలో, దుకాణాల్లో సామాన్యులకు అందకుండా ఆకాశంలో విహరిస్తున్న ధరలను కిందికి దింపాలని, ఒక్క పండుగ రోజుల్లోనే కాక సాధారణ రోజుల్లో కూడా ధరలు భారీగా ఉండకుండా ఎప్పటిక ప్పుడు ధరలను నియంత్రించేందుకు శాశ్వత ప్రాతిపదికపై గట్టి చర్యలు తీసుకోవాలని, ధరలను ప్రభుత్వమే ప్రకటించేవిధంగా చర్యలు చేపట్టాలని, అన్ని దుకాణాల వద్ద ఖచ్చితంగా బోర్డుల మీద ధరలు ప్రకటించేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## భక్తిశ్రద్ధలతో.. ఆంజనేయస్వామికి పూజలు

### నేత్రపర్వంగా.. హనుమద్వ్రతం

హనుమద్వ్రతాన్ని పురస్కరించుకుని గత నెల 27న నెల్లూరులోని శ్రీరామ మందిరాలు, ఆంజనేయస్వామి దేవాలయాల్లో ప్రత్యేక అలంకారాలు విశిష్టపూజలు జరిగాయి. పలు ఆలయాల్లో స్వామివారికి పంచామృతాభిషేకాలు, ఆకుపూజలు చేశారు. కరోనా నేపథ్యంలో భక్తులు నిబంధనలు పాటిస్తూ ఆలయాలకు వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. నెల్లూరు దర్గామిట్టలో ఉన్న శబరి శ్రీరామక్షేత్రంలో శ్రీ ఆంజనేయస్వామికి విశేషహోమాలు చేసి నాగవల్లీ దళార్చనను నేత్రపర్వంగా నిర్వహించి భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా రామకోటి గ్రంథాలను ప్రదర్శించి శ్రీరామకోటి స్థూపం దాకా ఆ గ్రంథాలను ఊరేగింపుగా తీసుకువెళ్లి వాటికి పూజలుచేసి రామకోటి స్థూపంలో నిక్షిప్తం చేశారు. అదేవిధంగా నగరంలోని పప్పులవీధిలో ఉన్న శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలోను, మైపాడుగేటు వద్దనున్న ఆంజనేయస్వామి ఆలయం తదితర ఆలయాల్లో శాస్త్రోక్తంగా పూజలు జరిగాయి.



## రంగనాధస్వామికి
# పుష్కలంగా ముక్కోటి కానుకలు

- **నరసింహస్వామికి పెరిగిన ఆదాయం**

ముక్కోటి సందర్భంగా నెల్లూరు నగరంలోని రంగనాధస్వామికి, నరసింహకొండపై ఉన్న లక్ష్మీనరసింహస్వామికి రాబడి బాగా వచ్చింది. కోవిడ్ వైరస్ నేపథ్యంలో భక్తులు నిబంధనలు పాటిస్తూనే పెద్దసంఖ్యలో ఆలయాలకు తరలివచ్చి స్వామివార్లను దర్శించుకుని కానుకలు సమర్పించుకోవడం ఎంతైనా విశేషం. నగరంలోని రంగనాయకులపేటలో కొలువై ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ తల్పగిరి రంగనాధస్వామి ఆలయానికి ముక్కోటి సందర్భంగా ఇటీవల ఏర్పాటుచేసిన హుండీల్లో భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా 4,76,884 రూపాయలు ఆదాయం వచ్చింది. ఇది గత ఏడాదికంటే 2.71 లక్షల దాకా పెరిగింది. అదేవిధంగా టిక్కెట్ల విక్రయాల ద్వారా 10,03,140 రూపాయలు వచ్చిందని, ఇది గత సంవత్సరం కంటే 2.76 లక్షలు ఎక్కువని ఆలయ ఇ.ఓ డి.వెంకటేశ్వర్లు చెప్పారు. దేవాదాయశాఖ అధికారి ఎన్.వెంకటరమణ, ఆలయ ఛైర్మన్ కోట గురుబ్రహ్మం, సభ్యులు పిగిలం సుధీర్ ఈ లెక్కింపులో పాల్గొన్నారు.

### నరసింహస్వామి ఆలయ హుండీల లెక్కింపు :

నెల్లూరు రూరల్ పరిధిలోని నరసింహకొండలో వెలసివున్న వేదగిరి లక్ష్మీనృసింహ స్వామి దేవాలయంలోని హుండీలను గతనెల28న లెక్కించగా మే19 నుంచి ఇప్పటిదాకా భక్తులు హుండీల్లో సమర్పించుకున్న కానుకల ద్వారా 11,83,395 రూపాయలు వచ్చినట్లు ఆలయవర్గాలు పేర్కొన్నాయి. ఈ లెక్కింపులో ఆలయ ఛైర్మన్ ఇందుపూరు శ్రీనివాసులురెడ్డి, దేవాదాయశాఖ ఇన్స్పెక్టర్ చైతన్య, ఆలయ ఇఓ పోరెడ్డి శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు.

## సిద్ధమ్మతల్లికి విశేష పూజలు

మర్రిపాడు మండలంలోని రాజుపాళెం జాతీయరహదారి వద్ద వెలసివున్న సిద్ధమ్మ తల్లికి గతనెల 27న ఆ చుట్టుపక్కల గ్రామాల్లో ఉన్న ప్రజలు భక్తితో వచ్చి పూజలు చేసి పొంగళ్లు పెట్టుకున్నారు. అమ్మవారికి నైవేద్యం పెట్టి కొబ్బరికాయలు కొట్టి అందరినీ చల్లంగా కాపాడుతల్లీ అంటూ సిద్ధమ్మతల్లికి దండాలు పెట్టుకున్నారు.

# పరశురాముడు ప్రతిష్టించిన.. కోటితీర్థం శ్రీ కోటేశ్వరస్వామి దేవాలయం

**ఉరవళ్లు పరవళ్లతో గలగల పారే పెన్నానది.. చుట్టూతా పచ్చని కొండలు, చుట్టుపక్కల పచ్చని పంటపొలాలు, చల్లని చక్కని ప్రకృతి సోయగాల మధ్య.. సుప్రశాంత ఆధ్యాత్మిక వాతావరణంలో అలరారే క్షేత్రం.. కోటితీర్థంలోని శ్రీ కోటేశ్వరస్వామి దేవాలయం. రెండవ కాశిగా ఈ క్షేత్రం ప్రసిద్ధి చెందింది. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరుజిల్లా లోని చేజర్ల మండలం కోటితీర్థం గ్రామంలో వెలిసిన ఈ పుణ్యక్షేత్రం ఎంతో పురాతనమైనది. ఎంతో మహిమాన్వితమైన ఈ దేవాలయానికి ప్రాచీనమైన చరిత్రతో పాటు పురాణకాలం నాటి ఆసక్తికరమైన విశేషాలు కూడా ఉన్నాయి.**

జిల్లాలోని మండల కేంద్రమైన చేజర్లకు సుమారు పది కిలోమీటర్ల దూరంలో పెన్నానది ఒడ్డున వెలసిన కామాక్షిదేవి సమేత శ్రీ కోటేశ్వరస్వామి దేవస్థానం జిల్లాలోని పురాతన పుణ్యక్షేత్రాల్లో ఒకటి. భక్తుల కొంగుబంగారంగా కోరిన కోర్కెలు తీర్చే దైవంగా శ్రీ కోటేశ్వరస్వామి ప్రసిద్ధి. పురాణకాలంలో.. పరశురాముడు ఆ పరమేశ్వరుని అనుగ్రహం కోసం పరమభక్తితో ఇక్కడున్న పెన్నానది ఒడ్డున ఎంతో అత్యద్భుతమైన రీతిలో కోటిలింగాకృతులు కలిగిన ఈ శివలింగాన్ని ప్రతిష్టించి పూజలు చేశాడని అంటారు. కాలక్రమేణా..ఆ తర్వాత కాలంలో రాజుల ఏలుబడిలోకి వచ్చిన ఈ ప్రాంతం భక్తిభావాలతో పరిమళిం చింది. క్రీస్తుశకం 12, 13 శతాబ్దాల్లో చోళరాజుల పరిపాల నలో ఇక్కడ ఆలయం నిర్మించినట్లు చారిత్రిక ఆధారాలు, శిలా శాసనాలు ఉన్నాయి. నాటి రాజుల కాలంలోని అద్వితీయమైన శిల్పకళా వైభవం ఈ ఆలయ ప్రత్యేకత. దేవాలయ నిర్మాణ మంతా పెద్దపెద్ద రాతిబండలతో మనోహరంగా తీర్చిదిద్దారు. ఆలయ గర్భగుడి, ముఖమండపం, అంతరాలయం అన్నీ అత్యద్భుతమైన శిల్పకళా ప్రతిభతో అలరారుతూ ఉండేవి. ఆలయ ధ్వజస్తంభం నాటి ఆధ్యాత్మిక వైభవానికి పతాకగా





మన దేవాలయాలు (27)

నిలిచి ఉండేది. ఈ ఆలయంలో ఎంతో అపురూపమైన శివుని విగ్రహంతో పాటు పార్వతీదేవి అమ్మవారు, కుమారస్వామి, నందీశ్వరుడు, ప్రమథగణాలు వారికి నాయకుడైన వీరభద్రస్వామివారు ఇలా అనేకానేక దేవతామూర్తుల విగ్రహాలు ఉండేవని, కానీ కాలక్రమంలో అన్నీ శిథిలావస్తకు చేరుకున్నాయని చెప్తుంటారు.

చోళరాజుల కాలంలో ఇక్కడి పెన్నానది ఒడ్డున ఉన్న కోటితీర్థం గ్రామాన్ని ఓడరేవు ప్రాంతంగా రూపుదిద్దారు. ఓడలు నిలిచేందుకు పెద్దపెద్ద బండలతో రేవులో మెట్లను కూడా ఏర్పరచారు. మెట్లకు ఇరువైపులా శివపార్వతుల తాండవనృత్యం శిల్పాలను అందంగా మలిచారు. నదిలోకి దిగివున్నట్లుగా ఉన్న ఆ మెట్లు కొన్ని నేటికీ నాటి వైభవానికి సాక్ష్యంగా నిలిచే ఉన్నాయి. ఒకప్పట్లో ఏళ్ళ తరబడిగా ప్రతి ఏటా ఈ ఆలయంలో శివరాత్రి ఉత్సవాలు ఎంతో వేడుకగా జరిగేవి. ఆ ఉత్సవాలకు పెద్దసంఖ్యలో భక్తులు వచ్చి కోటేశ్వరస్వామివారిని పూజిస్తూ కోటి దీపాలు వెలిగించేవారు. అయితే ఆ తర్వాత కాలంలో ఆలయం ఆలనా పాలనా ఎవరూ పట్టించుకోకపోవడంతో క్రమేణా శిథిలావస్తకు చేరుకుంది. స్థానిక ప్రజలు, తెలుగురాయపురానికి చెందిన వెన్నెలకంటి సోదరులు కలసి కొంతకాలం కిందట ఈ ఆలయం ప్రాంగణంలో నవ గ్రహాలు, సుబ్రహ్మణ్యస్వామి గుడి, వినాయకుని మందిరంతో పాటు అయ్యప్పస్వామి గుడి, సాయిబాబా తదితర దేవతా మూర్తుల విగ్రహాలు ప్రతిష్టించడంతో ఆలయానికి కొత్త కళ వచ్చినట్లయింది. ఇటీవలి కాలంలో పురావస్తుశాఖ, దేవాదాయ శాఖ వారు పూనుకుని కొంతమేరకు ఆలయానికి పూర్వవైభవాన్ని సంతరించిపెట్టారు.

### వందల ఏళ్ళనాటి మర్రిచెట్టు :

ఆలయ ముఖద్వారం వద్ద వందల ఏళ్ళనాటి ఒక పెద్ద మర్రిచెట్టు భక్తులను బాగా ఆకట్టుకుంటుంది. పచ్చని ఆకు లతో ఎల్లప్పుడూ ఈ వృక్షం కళకళలాడుతూ ఉంటుంది. కాశీలో ఉన్నట్లుగానే ఇక్కడ ప్రకృతిశోభతో పాటు ప్రశాంత వాతా వరణం ఉండడంతో రెండవ కాశిగా కోటితీర్థం ప్రసిద్ధమైంది. ఈ ఆలయానికి ఎదురుగానే అవధూత భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి మందిరం కూడా ఉంది. వెంకయ్యస్వామివారు జీవించి ఉన్న కాలంలో కొద్దికాలం కోటితీర్థంలోని కోటేశ్వరస్వామివారి దేవస్థానంలో ఉంటూ అగ్నిగుండం పూజలు చేస్తూ భక్తుల కష్టాలు తీర్చేవారని కూడా స్థానిక పెద్దలు చెప్తుంటారు. శ్రీ కోటేశ్వరస్వామి దేవాలయంతో పాటు కోటితీర్థం గ్రామ మంతా పెన్నానది చల్లని గాలులతో సుప్రశాంత పల్లె వాతా వరణంలో ఉండడంతో ఈ ప్రాంతమంతా ఒక ఆధ్యాత్మిక క్షేత్రంలా ఉంటూ భక్తులను నేటికీ బాగా ఆకట్టుకుంటోంది.

# కల్యాణ వైభవం...!




పోలీసు శాఖలో వివిధ హోదాలలో నిజాయితీ కలిగిన అధికారిగా పేరుపొంది ఏయస్పీగా పదవీ విరమణ చేసిన పులగం వెంకటరామిరెడ్డి - మమతల కుమార్తె **సాయినందన - సందేష్ రెడ్డి** (నెల్లూరు వాస్తవ్యులు ధనుంజయ రెడ్డి - శ్రీవిద్యల కుమారుడు ) ల వివాహం డిసెంబర్ 27 వ తేదీ నెల్లూరులో జరిగింది. నవ దంపతులకు లాయర్ శుభాకాంక్షలు.




నిర్మాణరంగంలో అగ్రగామి సంస్థగా నెల్లూరులో తన ప్రస్థానాన్ని మొదలుపెట్టి హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై, విజయవాడ వంటి నగరాలలో తమ సంస్థను విస్తరింపచేసిన పావని గ్రూప్ భాగస్తులలో ఒకరైన చింతగుంపల రవికుమార్ - రాధికల కుమారుడు **రిషితేజ - డింపుల్ చౌదరి** (మల్లవరపు బాబు-విమలాదేవిల కుమార్తె)ల పెళ్లి డిసెంబర్ 27 న నెల్లూరులో జరిగింది. నూతన వధూవరులకు లాయర్ మంగళాశీస్సులు.




నెల్లూరు నగరంలో పేరుగాంచిన న్యాయవాది, పలు జాతీయ బ్యాంకులకు న్యాయ సలహాదారుగా ప్రసిద్ధి చెందిన పెనుబాక గంగాధర రెడ్డి - శోభారాణిల పెద్ద కుమార్తె **శ్రీ అభిజ్ఞారెడ్డి - శ్రీ చరణ్‌కుమార్‌రెడ్డి** (నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలం, ఇస్కపల్లి వాస్తవ్యులు లేట్. విజయభాస్కర రెడ్డి, శ్రీమతి భవానిల రెండవ కుమారుడు)ల కళ్యాణం డిసెంబర్ 27 వ తేదీ నెల్లూరులో జరిగింది. కొత్త జంటకు లాయర్ అభినందన ఆశీస్సులు.

# అభిమాన వీచిక.. అరుదైన కానుక



ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి ఆయన కుటుంబ అభిమాని చెన్నారెడ్డి భాస్కర్‌రెడ్డి అరుదైన కనుక అందించాడు. డిసెంబర్ 24వ తేదీ ఇడుపులపాయలో ముఖ్యమంత్రిని కలుసు కున్న ఆయన సియం తాడేపల్లిలో గృహప్రవేశం చేసిన రోజు, నామినేషన్ వేసిన సందర్భం, అఖండ విజయం సాధించిన తేదీలు ఉన్న వంద రూపాయల కరెన్సీ నోట్లను సేకరించి ఆయా సందర్భాల ఫోటోలను కరెన్సీ నోట్ల పక్కనే వుంచి ఫ్రేమ్ చేయించి జగన్‌కి బహూకరించాడు. భాస్కర్‌రెడ్డి స్వస్థలం నెల్లూరు జిల్లా అల్లూరు. వ్యాపార నిమిత్తం తొలుత గుంటూరులో ఉండి ఇప్పుడు చిలకలూరిపేటలో స్థిరపడ్డాడు. ఆయ నకు వైయస్ అంటే పిచ్చి అభిమానం. అదే అభిమానాన్ని ఇప్పుడు ఆయన కుమారుడిపై పెంచుకున్నాడు. ఇలా వైయస్ కుటుంబానికి సంబంధించిన ముఖ్యతేదీల అరుదైన నోట్లను సేకరించడం ఆయన హాబీ.

# పాత్రికేయులకు ఉపయోగపడేలా త్వరలో వెబ్‌సైట్



**- ప్రెస్ అకాడమీ ఛైర్మెన్ దేవిరెడ్డి శ్రీనాథ్**

ప్రెస్ అకాడమీ తరపున త్వరలోనే పాత్రికేయు లకు ఉపయోగపడేవిధంగా వెబ్‌సైట్‌ను ప్రారం భించనున్నామని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధిపనుల వివరాలను దానిలో పొందుపర స్తామని, పాత్రికేయులు వృత్తిపరంగా ఆ వెబ్‌సైట్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఏపి ప్రెస్ అకాడమీ ఛైర్మెన్ దేవిరెడ్డి శ్రీనాథ్ చెప్పారు. త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ఈ వెబ్‌సైట్ ప్రారంభించేందుకు కృషిచేస్తున్నామన్నారు. గతనెల 30న నెల్లూరుకు వచ్చిన శ్రీనాథ్‌కు నగరంలోని ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో ఆర్డీఓ హుస్సేన్‌సాహెబ్ స్వాగతం పలికారు. శ్రీనాథ్ మాట్లాడుతూ పాత్రికేయ వృత్తిపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగించేందుకు ప్రెస్ అకాడమీ శిక్షణా తరగతులు నిర్వహిస్తోందని, ఇప్పటిదాకా 11జిల్లాల్లో పాత్రికేయులకు ఆన్‌లైన్ ద్వారా శిక్షణ ఇచ్చామని, ఇందుకు విఎస్‌యు రిజిస్ట్రార్ ఎల్‌వి కృష్ణారెడ్డి ఎంతగానో సహకరిస్తున్నారని తెలిపారు. డిగ్రీ అర్హతతో జర్నలిస్టులుగా పనిచేస్తూ పీజీ, డిప్లొమా ఇన్ జర్నలిజంపై ఆసక్తి ఉన్నవారికి విఎస్‌యులోను, యోగి వేమన విశ్వవిద్యాలయంలోనూ రాయితీతో కోర్సు చేయడానికి ప్రెస్ అకాడమీ ఒప్పందం కుదుర్చుకుం దన్నారు. పాత్రికేయులకు ఉపకరించే విధంగా ఇప్పటిదాకా ప్రెస్ అకాడమీ తరపున 12 పుస్తకాలను ముద్రించామని వాటిని పాత్రికేయులకు త్వరలో పంపిణీ చేస్తామన్నారు. జర్నలిస్టుల్లో వృత్తినైపుణ్యం పెంపొందించేందుకు ప్రెస్అకాడమీ కృషిచేస్తుందని, ఆన్‌లైన్ తరగతుల ద్వారా పలు అంశాలపై ప్రత్యేక శిక్షణ ఇస్తుందని, ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని జర్నలిస్టులు ఉన్నతస్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఆయన వెంట విఎస్‌యు రిజిస్ట్రార్ ఎల్‌వి కృష్ణారెడ్డి, జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు ఉన్నారు.

# పీజీ ఫలితాల్లో 'కృష్ణచైతన్య' ప్రతిభ



విఎస్‌యు ఇటీవల విడుదల చేసిన పీజీ నాల్గవ సెమిస్టర్ ఫలితాల్లో నెల్లూరు లోని కృష్ణచైతన్య డిగ్రీ, పీజీ కళాశాలకు చెందిన విద్యార్థులు యూనివర్శిటీ స్థాయిలో మొదటి స్థానాలు సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు. మ్యాథమాటిక్స్ విభాగంలో వంకి అనూహ్య 82 శాతం మార్కులతో యూనివర్శిటీ స్థాయిలో మొదటి ర్యాంకు సాధించిందని, తరువాత 5 ర్యాంకులు కూడా తమ విద్యార్థులే సాధించారని కళాశాల డైరెక్టర్లు డా.ఆర్‌వి కృష్ణారెడ్డి, పి.చంద్రశేఖర్‌రెడ్డిలు సంతోషం వ్యక్తంచేస్తూ ఆ విద్యార్థినిని అభినందించారు. అదేవిధంగా కెమిస్ట్రీలో పుట్టా హారిక 79 శాతం మార్కులతో మొదటిస్థానం సాధించిందని, దుంపా శ్రీలేఖ 78శాతం మార్కులతో ద్వితీయ స్థానం సాధించిందని, ఎమ్మెస్సీలో అన్ని విభాగాల నుంచి తమ విద్యార్థులు మొదటిస్థానంతో పాటు వరుసగా 5స్థానాలు సాధించడం తమకెంతో ఆనందంగా ఉంద న్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులందరినీ వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లతో పాటు ప్రిన్సిపాల్స్ యు.మల్లికార్జునయ్య, టి.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ సందర్భంగా.. పేదలకు వస్త్రదానం

**సాల్వేషన్ ఆర్మీ చర్చి నిర్వాహకుల సేవలు**



క్రిస్మస్ వేడుకలను పురస్కరించు కుని ఇటీవల నెల్లూరు దర్గామిట్టలోని సాల్వేషన్ చర్చి నిర్వాహకుల ఆధ్వ ర్యంలో పేదలకు వస్త్రదానం జరి గింది. చర్చి సెంట్రల్ కోర్ సెక్రటరీ, డిసిసి ఉపాధ్యక్షుడు తలారి బాల సుధాకర్ నేతృత్వంలో, సంఘకాపరి తేజరూప్‌కుమార్, డివిజినల్ కమాం డర్ ప్రసాద్, చర్చి కమిటీ సభ్యులు, సంఘ పెద్దలు అందరూ కలిసి ఈ సందర్భంగా చర్చికి విరాళంగా మూడున్నర లక్షల రూపాయల విలువజేసే ఏసీలు బహుకరించిన విశాఖ విమానాశ్రయం డైరెక్టర్ రాజ్‌కిషోర్‌ను ఘనంగా సన్మానించారు. తొలుత చర్చిలో లోకరక్షకుడైన ఏసుక్రీస్తు జన్మదిన విశేషాలను తెలియజేస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

# గూడూరు పిఆర్‌క్లబ్ కొత్త కార్యవర్గం



గూడూరులోని పిఆర్ క్లబ్‌కు ఇటీ వల కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా కోడూరు మీరారెడ్డి, కార్యదర్శిగా శీకిరెడ్డి మధుసూదనరెడ్డి, కోశాధికారిగా పేటేటి వెంకటేశ్వరరావుతో పాటు మరో 10 మంది కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. క్లబ్ సభ్యులు ఎల్లసిరి గోపాల్‌రెడ్డి, శ్రీకంటి రామ్మోహన్‌రావు, చదలవాడ హరిబాబు, తలమంచి సిద్ధారెడ్డి, పూడి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఈ ఎన్నిక జరిగింది. ఈ కార్యక్రమంలో మల్లు విజయకుమార్‌రెడ్డి, గోపాలకృష్ణ యాదవ్, వై.జనార్ధన్‌రెడ్డి, శనగల వెంకటరావు, మెంటా రాధాకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌కి జనాదరణ.. నేతలకు నిరాదరణ

(మొదటి పేజీ తరువాయి)

సామాన్య ప్రజలలాగే జగన్‌ని సియంగా చూడాలనుకున్న ఈ నాయకులు కూడా ఎన్నికల ముందువరకు ప్రజలలో మమేకమై పనిచేశారు, ప్రజాప్రతినిధులుగా గెలిచినప్పటి నుండి తమ ధోరణే మార్చుకున్నారు. తమ అసలు స్వరూపాన్ని బయటపెట్టారు. జగన్‌ని చూసి తమకు ఓటేశారు తప్ప తమను చూసి కాదని బాహాటంగానే మాట్లాడడం మొదలుపెట్టారు. ఎన్నికల నాటివరకు అందరికి అందుబాటులో వున్న ఎక్కువ శాతం మంది నాయకులు ఇప్పుడు ప్రజల మనసులకు దగ్గర కాలేకపోతున్నారు. రాష్ట్రంలో కొన్ని చోట్లయితే తమ పార్టీయా లేక వేరే పార్టీయా అన్న వ్యతాసం కూడా లేకుండా తమ వ్యక్తిగత గతానుభవాలను దృష్టిలో పెట్టుకుని కక్ష సాధింపు ధోరణితో వ్యవహరిస్తున్నారనే భావం సీనియర్లలో వ్యక్తమవుతోంది.

## గ్రూపు రాజకీయాలు, ఆధిపత్య పోరు....

ప్రజలలో ఉన్న అసంతృప్తిని ఎవరైనా ప్రస్తావిస్తే ఆ వ్యక్తి తమ పార్టీకి చెందినవాడైనా సరే 'పార్టీ వ్యతిరేకి' అని ముద్ర వేసి దూషించడమో దాడి చేయడమో చేస్తున్నారు. ముఖ్యంగా కొన్ని జిల్లాలలో, నియోజక వర్గాలలో ఆధిపత్య పోరుతో జరుగుతున్న గ్రూపు రాజకీయాలతో తమ పార్టీ నాయకులే ఒకరినొకరు దూషించుకుంటుండడంతో క్యాడర్ అయోమయంలో పడింది. 'విడవమంటే పాముకి కోపం.. మింగమంటే కప్పకు కోపం' అన్న చందంగా వైసిపిలోనే ఏ నాయకుడి దగ్గరకి వెళ్తే ఏ నాయకుడి ఆగ్రహానికి బలవుతామో అర్ధంగాక పార్టీ శ్రేణులు తలలు పట్టుకుంటున్నారు. ఒకరి నియోజకవర్గంలో మరొకరి సిఫారసులు తమకెక్కడ తలనొప్పులు తెచ్చి పెడతాయోననే భయంతో చాలా చోట్ల అధికారులు సైతం హడలిపోతున్నారు. పాత, కొత్త తరాల మధ్య ఆధిపత్య పోరుతో ఏర్పడుతున్న సమన్వయ లోపం కారణంగా గ్రామ, మండల స్థాయి నాయకత్వంలో సైతం అయోమయ పరిస్థితులు నెలకొని అసంతృప్తి జ్వాలలు రేగుతున్నాయి. తమదంతా ఒకే పార్టీ తమకంతా ఒకే నాయకుడు అనే పరిస్థితి ప్రస్తుతం ఆంధ్రాలో అస్సలు లేదు. ఎవరెవరి స్వప్రయోజనాల కోసం వాళ్ళు తపన పడుతున్నారు తప్ప పార్టీ శ్రేణులను, పార్టీ కోసం రాత్రింబవళ్లు శ్రమించిన కార్యకర్తలను పూర్తిస్థాయిలో విస్మరించారన్న మాట బలంగా వినపడుతోంది.

## మధ్య తరగతి ప్రజలకు దూరం...

మరోవైపు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలతో కేవలం బడుగు బలహీన వర్గాలవారికే లబ్ధి చేకూరుతుందని, ఆ పథకాల ఫలితంగా రాష్ట్రంలో నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటిపోయి మధ్యతరగతి ప్రజలకు బ్రతుకు భారమైందన్న వాదన కూడా బలంగా వినిపిస్తోంది. జగన్‌రెడ్డి పథకాలకు నిత్యావసరాల ధరల పెరుగదలకి సంబంధం లేదన్న వాస్తవాలను కూడా ప్రజలకు అర్ధమయ్యే రీతిలో నేతలు వివరించలేకపోతున్నారు.

## దూరమవుతున్న రెడ్డి సామాజిక వర్గం...

ఎలాగైనా ఈసారి రాజశేఖరరెడ్డి బిడ్డను గెలిపించుకోవాలి, ఆంధ్రాలో రెడ్డి సామాజిక వర్గాన్ని బలోపేతం చేసుకోవాలి అన్న దృఢ సంకల్పంతో జగన్ మోహన్‌రెడ్డికి, వైసిపికి అండగా నిలచిన రెడ్డి సామాజిక వర్గం అధికశాతం అసంతృప్తితో రగిలిపోతోందన్నది కూడా సర్వత్రా వినిపిస్తోంది. రెడ్ల ప్రాబల్యం బలంగా ఉన్న జిల్లాలలో సైతం వర్గ రాజకీయాలతో పాటు కుల రాజకీయాలకు నేతలు ప్రాధాన్యతనిచ్చి రెడ్లను చులకన చేస్తున్నారన్నది కూడా ఇప్పుడు చర్చనీయాంశమవుతోంది. రెడ్లకు కల్పించాల్సిన గౌరవం కల్పించడం లేదని, నేతల స్వప్రయోజనాల కోసమే కాకుండా వారి ఆధిపత్యానికి భంగం కలగకుండా ఇతర సామాజిక వర్గ నేతలు రెడ్లను చిన్నచూపు చూస్తున్నారని రెడ్లు ఆవేదన చెందుతున్నట్లు సమాచారం.

## వలంటీర్ల వ్యవస్థ అమోఘం...

దేశంలోనే ప్రప్రథమంగా ఆంధ్రా సియం జగన్ ప్రవేశపెట్టిన గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ ఇప్పుడు దేశంలోనే అత్యుత్తమ సేవా వ్యవస్థగా పేరు పొందింది. ఇతర రాష్ట్రాలు సైతం మన రాష్ట్రాన్ని అనుకరించే విధంగా వాలంటీర్ల వ్యవస్థ గుర్తింపును సాధించింది. మరో వైపు ఆంధ్రాలో జగన్ అందిస్తున్న సంక్షేమ పథకాలను తమ రాష్ట్రాలలో కూడా అమలు చేయాలని ఇతర రాష్ట్రాలు యోచిస్తున్నాయి, ఇందుకోసం తమతమ రాష్ట్రాలనుండి ప్రత్యేక అధికార బృందాలను పంపి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై అధ్యయనం కూడా చేయిస్తున్నాయి. అధికార వ్యవస్థతో కలిసి అద్భుతమైన పథకాలకు రూపకల్పన చేసి వాటిని ప్రజలకు అందించడంలో ముఖ్యమంత్రి జగన్ అలుపెరుగకుండా శ్రమిస్తున్నాడు. తన సుదీర్ఘ పాదయాత్రలో చేసిన ప్రమాణాలతో పాటు నవరత్నాలను ప్రతి పేదవాడి ఇంట ఆవిష్కరించే దిశగా అడుగులు వేస్తున్నాడు.

## నేతలు మారాలి ....

జగన్ అండతో ఆయన దయతో గెలిచి అధికారంలోకి వచ్చిన ఇతర నేతల పోకడ మారాలి, తమలోని అహంభావాన్ని పక్కన పెట్టి చిన్న వయస్సులో భగవంతుడు ఇచ్చిన మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తుతో పాటు రాష్ట్ర పురోగతికి కూడా బంగారు బాటలు వేసుకోవాలి. ఇప్పుడు పదవి అధికారం ఉన్నాయని విర్రవీగితే వారి భవిష్యత్తు ప్రశ్నార్థకమే అవుతుంది. మహామహా కొమ్ములు తిరిగిన రాజకీయ దిగ్గజాలే తమ అహంభావ పోకడతో తెరమరుగై చరిత్రలో కలిసిపోయారు. ఎంత పెద్ద స్థాయిలో ఉన్నా ఎంత చిన్న స్థాయి వ్యక్తినైనా ఆప్యాయంగా పలకరించే మహానేత వై యస్ రాజశేఖరరెడ్డిని ఆదర్శంగా తీసుకుంటే ఆయనలాగా చరిత్రలో చిరస్థాయిగా మిగిలిపోతారు. లేదంటే చరిత్రలో కలిసిపోతారు.

## తండ్రి బాటలో తనయుడు ....

ముఖ్యమంత్రి జగన్ చాలా విషయాలలో తండ్రి బాటలో నడుస్తున్నాడు. తనని కలిసిన వారిని తనకు తెలిసిన వారిని పలకరించడంలో ఆప్యాయతను కురిపిస్తున్నాడు, నిష్కల్మషమైన నవ్వుతో పలకరించి పులకరింపచేస్తున్నాడు. 1500 కిలోమీటర్లకు పైగా పాదయాత్ర చేసి, ప్రజల కష్టాలు కన్నీళ్లు దగ్గరగా చూసిన దివంగత నేత రాజశేఖరరెడ్డి భవిష్యత్ తరాలు గుర్తుపెట్టుకునే స్థాయిలో తన పరిపాలన సాగించి కొన్ని లక్షల గుండెల్లో కొలువయ్యాడు. తండ్రికి రెట్టింపుగా 3000 కిలోమీటర్లకు పైగా పాదయాత్రలో ప్రతి పేదవాడి గుండె తలుపు తట్టిన జగన్‌మోహన్ రెడ్డి, ప్రజాసేవలో కూడా తన తండ్రికంటే రెట్టింపు స్థాయిలో గుర్తింపును సాధించి కొన్ని కోట్ల హృదయాల్లో కొలువై ఉండాలని తపిస్తున్నాడు... శ్రమిస్తున్నాడు.


వైసిపి బలగం జగన్‌కి బలంగా మారి ఆయన సంకల్ప సిద్ధికి తోడుగా నిలవాలి. ఆయన పార్టీ నేతలు ఇకనైనా తమ ధోరణి మార్చుకుని జగన్ వెంట నడిస్తే తండ్రీ కొడుకులలాగే వీళ్ళు కూడా మహా నేతలవుతారు. లేదంటే మాజీలుగా మిగిలిపోతారు.

పార్టీలో రెండు, మూడు, నాలుగు, ఐదు స్థానాలలో ఉన్న పెద్దలైనా రాజకీయాలతో సంబంధం లేని వారితో జిల్లాల వారీగా కోర్ కమిటీలను ఏర్పాటు చేసి నిజానిజాలను తెలుసుకుని తమవారెవరో, పగవారెవరో గుర్తించి పరిస్థితులను చక్కదిద్దకపోతే అసంతృప్తివాదుల సంఖ్య పెరిగిపోయే ప్రమాదముంది.

వీక్షణం

- మంజీర

# మేకప్ వేయకనే ప్యాకప్



డిసెంబర్ నెలలో దాదాపుగా అందరూ రాబోయే జనవరి ఒకటి కోసం ఎదురుచూస్తారు. కానీ రజనీ అభిమానులు మాత్రం ఈ ఏడాది డిసెంబర్31 కోసం ఎదురు చూశారు. ఆ రోజున రజనీకాంత్ రాజకీయ పార్టీని ప్రకటిస్తారని చెవులు రిక్కించుకుని వేచి ఉన్నారు. డిసెంబర్ 31కి రెండు రోజుల ముందే 'అమంగళం ప్రతిహతమగుగాక' అన్నట్లు రాజకీయ పార్టీ పెట్టబోవడం లేదని చెప్పడానికి విచారం వ్యక్తం చేశాడు రజనీకాంత్.

పాతికేళ్ల నిరీక్షణ... సినిమాకైతే ఇంతకంటే సక్సెస్ ఫార్ములా మరొకటి ఉండదు. నిరీక్షణ క్లైమాక్స్ శుభాంతమే అవుతుంటుంది. రజనీకాంత్ పొలిటికల్ పార్టీ మూవీ మాత్రం క్లాప్ కొట్టకనే 'కట్' చెప్పేసింది. 'మేకప్ వేయకనే ప్యాకప్' చెప్పుకుంది. ఒక సినిమా సెట్స్ మీదకు రావాలంటే మొదటగా కథ, స్క్రిప్టు, నిర్మాత, డైరెక్టర్, హీరో... ఈ పంచష్టయం సిద్ధంగా ఉండాలి. ట్వంటీఫోర్ క్రాఫ్ట్ సంగతి ఆ తర్వాత చూసుకుంటారు. రజనీకాంత్ పొలిటికల్ మూవీ కోసం అభిమానులు పాతికేళ్లుగా ఎదురుచూశారు. ట్వంటీ ఫోర్ క్రాఫ్ట్ దాదాపుగా సిద్ధమైనట్లే అభిమానులు ప్రాంతాల వారీగా కమిటీలు కూడా వేసుకున్నారు. పేరుకి అవి అభిమాన సంఘాలే అయినా... రజనీ రాజకీయ పార్టీ ప్రకటన చేసిన మరుక్షణమే ఆ అభిమాన సంఘాలన్నీ రాజకీయ పార్టీ కమిటీలుగా మారిపోవడానికి కూడా సిద్ధమైపోయాయి. వారి అభిలాష మీద నీళ్లు కుమ్మరించేశారు శివాజీరావు గైక్వాడ్. అభిమానుల అభిలాషకు – ఇది విడుదలయ్యే సినిమా కాదని రజనీకాంత్ ప్రకటించడానికి మధ్య 'అరుణాచల పరిక్రమ' అంత పొడవున ఒక పూర్తి నిడివి సినిమానే నడిచింది.

## బరువైన కిరీటం

రజనీకాంత్ రాజకీయ పార్టీ చిత్రమ్ ఐదేళ్లకోసారి అసెంబ్లీ ఎన్నికల ముందు చర్చలోకి వస్తుండేది. మీడియా అత్యుత్సాహం, అభిమానుల ఆశావహ ఉత్సాహం మధ్య కొద్ది నెలలు గడిచిపోయేవి. ఎన్నికలు దగ్గరపడే లోపు ఆ రీలు తనకు తానుగా చుట్టచుట్టుకుని అటకమీదకెక్కేది. మీడియా కూడా ఫుటేజ్‌లను హార్డ్ డిస్క్‌లో భద్రపరుచుకుని ఆ సమయంలో తెరమీదకొచ్చిన 'ఎన్నికల సిత్రాల' మీద వార్తలను కవర్ చేసుకుంటూ ఉండేది. ఇది ఇలా ఉండగా మూడేళ్ల కిందట ఇదే నెల 31వ తేదీన (2017, డిసెంబర్31) 'తమిళనాడులో రాజకీయ శూన్యత ఏర్పడింది. ఆ శూన్యతను భర్తీ చేయడానికి కొత్త రాజకీయ పార్టీ అవసరం ఉంది' అని గంభీరమైన ప్రకటన చేశాడు రజనీకాంత్. ఆ ముందటి ఏడాది (2016, డిసెంబర్ 5వతేదీ) జయలలిత మరణించడంతో రజనీకాంత్ ప్రకటనకు బలం చేకూరింది కూడా. ఇన్నాళ్లూ జయలలిత భయంతో రాజకీయ ప్రకటన చేయలేకపోయిన రజనీకాంత్, పురచ్చితలైవి మరణం తర్వాత నోరు విప్పాడని విశ్లేషకులు కూడా రజనీకాంత్ ప్రకటనకు కొంత ప్రాముఖ్యతనిచ్చారు. 'రాష్ట్రంలో తలైవి శకం ముగిసింది. మా సూపర్‌స్టార్ నోరు విప్పాడు. ఏదో ఒక నాటికి 'తలైవా' కాలేకపోతాడా' అని రజనీకాంత్ అభిమానులు అప్పటి నుంచి తమ అభిమాన నటుడిని స్టార్ అనడం మానేసి తలైవా అని పిలుచుకోసాగారు. అయితే... తలైవా కిరీటం సూపర్ స్టార్ బిరుదులాగ తల వెనుక మెరుస్తూ ఉండదని, తల మీద బరువుగా ఉంటుందని రజనీకాంత్‌కి అవగతమైంది.

## పేరు మారింది!

మూడేళ్ల కిందటి ప్రకటనకు ఈ ఏడాది ప్రకటనకు మధ్య రజనీకాంత్ రాజకీయ ప్రయత్నం కూడా ఏమీ చేయలేదా అంటే... కొంత ప్రయత్నం చేశాడనే చెప్పాలి. గత ఏడాది 'అనైతిందియ మక్కల్ శక్తి కళగమ్' పేరుతో ఒక పార్టీ పేరు రిజిస్టర్ చేశారు. ఆ పేరుకు తెలుగర్థం 'అఖిల భారత ప్రజాశక్తి పార్టీ. తమిళనాడు అసెంబ్లీకి ఉన్న 234 స్థానాలకు అభ్యర్థులను నిలిపే ఉద్దేశాన్ని కనబరిచారు కూడా. అదే పార్టీని ఈ ఏడాది 'మక్కల్ సేవై కట్చి'గా పేరు మార్చారు. ఈ రీల్‌లో 'రజనీ మక్కల్ మండ్రమ్(రజనీకాంత్ అభిమాన సంఘం)' టూటికోరన్ విభాగపు సెక్రటరీ ఆంటోనీ స్టాలిన్ రోల్ కీలకం. పార్టీ రిజిస్ట్రేషన్ రజనీకాంత్ పేరుతోనే జరిగింది. ఇది ఎంజీఆర్ ఫార్ములా. ఎంజీఆర్ 'ఏఐఏడిఎంకే' రిజిస్టర్ ప్రక్రియను కూడా ఆయన అభిమాన సంఘంలో కీలకమైన అంకాపూర్ రామలింగం చేతుల మీదుగా జరిగింది.

## ఆధ్యాత్మిక రాజకీయం

మన దగ్గర ఆధ్యాత్మికతతో రాజకీయం చేస్తున్న బాబాలు మెండుగానే ఉన్నారు. సన్యసించిన యోగులు రాష్ట్ర ముఖ్యమంత్రులు అవుతున్నారు. కానీ రాజకీయాన్ని ఆధ్యాత్మికతతో నింపాలన్న 'బీ చుక్క ఏ చుక్క బాబా'కు మాత్రం అది సాధ్యం కాలేకపోయింది. రాజకీయాల్లో ఆధ్యాత్మిక చింతనను చొప్పించాలనే రజనీకాంత్ ఫార్ములా పొలిటికల్ మూవీ సెట్స్ మీదకు రాకనే ప్రాజెక్టు వెనక్కి పోయింది. బీ చుక్క ఏ చుక్క బాబాకి ఈసీ ఎన్నికల చిహ్నంగా ఇచ్చిన 'ఆటో' నచ్చలేదా? ఆటోలో అసెంబ్లీకి వెళ్లడం సాధ్యం కాదనుకున్నాడా? అసెంబ్లీలో అడుగుపెట్టడం అంటే సిగరెట్‌ను గాల్లోకి ఎగరేసి పెదవులతో పట్టుకున్నట్లు కాదని కూడా అనుకున్నాడేమో! రజనీకాంత్ మనసులో ఏమనుకున్నాడో మరి!!

## ఈ తూరుపు ఆ పడమర

రజనీకాంత్ పార్టీ వార్తలు ఊపందుకోగానే మరో తమిళ నాయకుడు కమల్‌హాసన్‌లో ఆశలు చిగురించాయి. సూపర్‌స్టార్‌తో కలిసి పనిచేయడానికి తాను సిద్ధమని బేషరతుగా ప్రకటించాడు. కమల్ స్నేహ హస్తాన్ని అందుకోవడానికి రజనీకాంత్ మీనమేషాలు లెక్కపెట్టడం కరెక్టే. ఎందుకంటే రజనీకాంత్ ఆస్తిక వాది, కమల్ నాస్తిక వాది. రాజకీయంగా కలిసి పని చేయడానికి ఆస్తిక-నాస్తికతలు సైద్ధాంతిక విభేదాలకు దారి తీయకపోవచ్చు. కానీ రజనీకాంత్ ఆధ్యాత్మిక రాజకీయానికి మాత్రం తీవ్రమైన వైరుధ్య కారకాలే.

## అనారోగ్యం ప్రభావం

రజనీకాంత్ రాజకీయపార్టీ ప్రకటన వెనక్కి పోవడం వెనుక కుటుంబసభ్యుల ప్రభావం ఉంది. దాంతో పాటు అనారోగ్యం కారణాల దృష్ట్యా పార్టీ పెట్టడం లేదని రజనీ స్పష్టం చేశాడు. అయినా తన ప్రజా సేవ కొనసాగుతుందని, ఇందులో ఎటువంటి ఆటంకం ఉండదని, తన ప్రజాసేవకు రాజకీయాలతో ఎలాంటి సంబంధం లేదని వివరించాడు. పార్టీ పెట్టాలంటే లక్షలాది మంది మధ్యలోకి వెళ్లాల్సి వస్తుందని, తన ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ సాహసం చేయలేనని ఆయన వివరించాడు. ఈ పరిస్థితుల్లో రాజకీయంగా ఎలాంటి నిర్ణయం తీసుకోలేనని తెలిపాడు. అయితే నిజం మాట్లాడేందుకు తాను ఎప్పుడూ వెనుకాడబోనని, రాజకీయాలతో సంబంధం లేకుండా ప్రజాసేవ తప్పనిసరిగా కొనసాగుతుందని చెప్పాడు. తాను పార్టీ స్థాపిస్తానని ప్రకటించినప్పుడు అభిమానులు ఎంతో సంతోషించారని, కానీ మళ్ళీ ఈ ప్రకటనతో అభిమానులు నిరాశ చెంది ఉండవచ్చని, అందుకు తాను క్షమాపణ చెప్తున్నానని రజనీ విశదీకరించడంతో రజనీ రాజకీయ రంగ ప్రవేశం మ్యాకప్ వేయకుండానే ప్యాకప్ చెప్పినట్లైంది.

# మెట్ట ప్రాంతానికి.. ఇక మంచిరోజులు

- అభివృద్ధితో..వలసలకు చెక్!
- మంత్రి గౌతంరెడ్డి చొరవతో కదులుతున్న ప్రగతి రథం



**పనులు లేక బతుకుతెరువు కోసం పొట్టచేతపట్టుకుని ఇతర ప్రాంతాలకు వలస వెళ్ళే వేలాది మంది మెట్ట ప్రాంత ప్రజలకు మంత్రి మేకపాటి గౌతంరెడ్డి శుభవార్త అందించాడు.**

ప్రజలు వలసలు వెళ్ళకుండా వారికి అవసరమైన అన్నిరకాల ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టేందుకు కృషిచేస్తున్నానని, త్వరలోనే ఈ నియోజకవర్గంలో సుమారు 10వేల ఉద్యోగాలు వచ్చేలా కృషి చేసి, యువతకు ఉపాధి కల్పిస్తానని హామీ ఇచ్చాడు. గౌతంరెడ్డి రాష్ట్ర పరిశ్రమల మంత్రి అయ్యాక ఎన్నో ఏళ్ళుగా ఎలాంటి అభివృద్ధికి నోచుకోని మెట్టప్రాంతమైన ఆత్మకూరు నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగవంతం చేస్తున్నాడు. గతంలో మాదిరిగా మెట్టప్రాంత ప్రజలు బతుకుతెరువు కోసం ఇక ఎక్కడికీ వలసలు వెళ్ళే అవసరం లేకుండా అనేకానేక పథకాలను, కార్యక్రమాలను చేపట్టి ప్రగతి రథాన్ని పరుగులు తీయిస్తూ ఆత్మకూరు ప్రాంతంపై తనకున్న అభిమానాన్ని చాటుకుంటున్నాడు. తాజాగా ప్రభుత్వం అందజేస్తున్న పేదలకు ఇళ్ళ పట్టాల పంపిణీని ఆయన స్వయంగా పర్యవేక్షిస్తూ ఆత్మకూరు నియోజకవర్గంలో 169 లేఅవుట్లలో 9522 ఇళ్ళ స్థలాల పట్టాలను పంపిణీ చేయించాడు. ఈ కార్యక్రమంలో భాగంగా గతనెల 30న మంత్రి ఆత్మకూరులో పర్యటించి మాట్లాడుతూ తనను ఆదరించిన ఆత్మకూరు ప్రజల రుణం తీర్చుకుంటానని, నియోజకవర్గ ప్రజలకు సాగునీటికి తాగునీటికి ఢోకా లేకుండా 853 కోట్లతో సోమశిల హైలెవల్ కెనాల్ తొలిదశ పనులను, మరో 648 కోట్లతో రెండోదశ పనులను, 632 కోట్లతో సోమశిల ఉత్తరకాలువ విస్తరణ పనులను పూర్తిచేయిస్తానని ప్రజలందరి హర్షధ్వానాల మధ్య ప్రకటించాడు. ఈ సందర్భంగా ఆత్మకూరులో కొత్తగా నిర్మించిన ఐసిడిఎస్ సిడిపిఓ భవనాన్ని ప్రారంభించాడు. ఆ తర్వాత ఆత్మకూరు ప్రభుత్వాసుపత్రిలో 3.16 కోట్లతో నిర్మించనున్న మూడు భవన సముదాయాలకు శంకుస్థాపన చేసి, అనంతరం నియోజకవర్గంలో ప్రతి ఇంటికీ కుళాయి ఏర్పాటుచేసి తాగునీరు అందించేలా 17.41 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న మంచినీటి పథకం శంకుస్థాపన పైలాన్‌ను ఆవిష్కరించాడు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కులమత ప్రాంతాలకు అతీతంగా రాష్ట్రవ్యాప్తంగా కనీవినీ ఎరుగని విధంగా అభివృద్ధిపనులు చేయిస్తూ ప్రజలందరి అభినందనలు అందుకుంటున్నారని, ఎన్నెన్నో చరిత్రాత్మకమైన నిర్ణయాలు తీసుకుంటూ 'నవరత్నాల' పథకాలలో రాష్ట్ర ప్రజలకు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలెన్నో చేస్తున్నారని కొనియాడాడు.






**శ్రీ నారపరెడ్డి కోదండరామరెడ్డి, M.A. గారు**

జననం: 07-07-1932 మరణం: 5-01-2011

## దశమ వర్ధంతి

పూజ్యులు, మా ఇంటి దైవం
మా పురోభివృద్ధికి ముఖ్యకారకులు, "మిత్రబంధు"

**శ్రీ నారపరెడ్డి కోదండరామరెడ్డి, M.A. గారు**
(మైపాడు వాస్తవ్యులు)
స్వర్గస్తులై తేది 05-01-2021 నాటికి
పది సంవత్సరాలు నిండనున్న సందర్భంగా
ఆయన దివ్యస్మృతిని స్మరించుకుంటూ
వారి పవిత్రాత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...

**శ్రీమతి నారపరెడ్డి సులోచనమ్మ** - భార్య

కుమారులు - కోడళ్ళు
డాక్టర్ ఎన్.విష్ణుస్వరూప్‌రెడ్డి - డాక్టర్ శాంతి
ఎన్.వినోద్‌రెడ్డి - షాలిని

కుమార్తెలు - అల్లుళ్ళు
జి.సుప్రియ - జి.విజయసింహారెడ్డి
ఎన్.పద్మప్రియ - ఎన్.చంద్రారెడ్డి

మనుమలు, మనుమరాండ్రు
జి.అభిషేక్‌రెడ్డి, వైష్ణవి
జి.అనుదీప్, భావిక, రాహిల్, రుషిల్ సాకేత్,
విషాల్, మేఘన, హర్ష, సంజన, వినూష

మునిమనుమరాలు - అమైర

CRM IT Customer Success Partner | Fortune Summit business park NR Towers, BANGALORE.

Edited, Published, Printed & Owned by **THUNGA SIVAPRABHATH REDDY**, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Printed & Published at **Roopa Graphics**, Magunta Layout, NELLORE-3. Cell: 9866314741. Editor-**THUNGA SIVAPRABHATH REDDY,** Managing Editor : **T.BHARATHI REDDY,** Sub-Editor : **MADDURU SRINIVASULU.** e-mail: lawyerpatrika@gmail.com